Vol. II
No. 4.

10th February, 1976.
(Tuesday)
21 Magh, 1897 S. E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

### CONTENTS

| | PAGES |
|---|---|
| Oral Answers to Questions | .. 267 |
| Short Notice Questions and Answers. | .. 287 |
| Message from the Governor | .. 291 |
| Matter under Rule 341: | |
| re: Non-payment of salaries to Hindi Pandits. | .. 291 |
| Calling Attention to Matters of Urgent Public Importance: | |
| re: Shifting the Tanning Industries from Mushirabad to the outskirts of the Municipal limits. | .. 292 |
| re: Release of the stocks of Mollasses into the drainage canals. | .. 263 |
| Papers laid on the Table: | |
| (1) Tenth Annual Report of the A. P. Vigilance Commission for 1974-75. | .. 294 |
| (2) Amendment to the A. P Legislature Members Travelling Allowance Rules, 1961. | .. 294 |
| (3) Notification of the Election Commission of India making Corrections in Table B of the Delimitation Commission's Order in respect of Delimitation of Parliamentary and Assembly Constituencies in the State of Andhra Pradesh. | .. 294 |
| (4) Notification amending the A. P. Land Revenue Remission and Suspension Rules, 1968. | .. 295 |
| (5) Amendments to the Andhra Inams (Abolition and Conversion into Ryotwari) Rules, 1957. | .. 295 |

[Contd. on 3rd Cover.

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH,
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD.
1976

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

Ninth Day of the Sixth Session of the
Andhra Pradesh Legislative Assembly.

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Tuesday, the 10th February 1976

The House met at Half-Past Eight of the Clock.

(Mr. Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

### VACANT SITE ATTACHED TO HYDERABAD HOUSE AT DELHI

121—

*6389-Q.—Sri Nallapareddi Srinivasul Reddy (Gudur) :—Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that there is an extent of 18 acres of vacant site attached to Hyderabad House at Delhi ; and

(b) whether the Govt. of Andhra Pradesh are proposing to sell away the vacant site which is worth some crores of Rupees?

The Chief Minister (Sri J. Vengal Rao):—(a) No Sir; the extent of vacant site attached to Hyderabad House at New Delhi is only 7-79 acres.

(b) Yes Sir.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— హైదరాబాదు హౌస్ క్రింద సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంత వ్యయం చేస్తున్నది ? కేంద్ర ప్రభుత్వానికి లీజ్‌కు ఇచ్చిన మాట యదార్థమేనా ? లీజ్ ఎమౌంటు ఎంత ఇస్తున్నారు ?

శ్రీ జె. వెంగళరావు :— వారికి లీజ్‌కు ఇచ్చిన మాట నిజమే. దాని ప్రకారం సంవత్సరానికి రు. 1,28,600 లు ఇవ్వాలి, టాక్సులు కట్టుకుని. దీని విషయంలో కొంత డిస్ప్యూట్ ఉంది. మొత్తం డబ్బు ఇంకా ఎడ్జస్టు కాలేదు. అవుతుంది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వానికి నష్టం వస్తున్న మాట యదార్థమేనా ? వారికి లీజ్‌కు ఇచ్చిన తరువాత మెయింటెనెన్స్

* An asterisk before the name indicates confirmation by the member.

మనం ఎందుకు భరిస్తున్నాం? దానిని ఏ రూపంలో అమ్మదలచుకున్నారు? ఖాళీ స్థలాలుగా అమ్మదలచుకున్నారా? పబ్లిక్ ఆక్షన్ పెడతారా? ప్లాట్లు చేసి అమ్మదలచుకున్నారా?

శ్రీ జె వెంగళరావు :— ఇందులో నష్టం అనే సమస్య లేదు వెనుకటి హైదరాబాదు ప్రభుత్వం లీజ్‌కు ఇచ్చింది. కొన్ని కండిషన్స్‌వల్ల ఎడ్జస్టు కాలేదు. మెయింటెనెన్స్ వారే చేసుకుంటున్నారు. అమ్మడానికి సంబంధించి మనకు అటువంటి రైట్ లేదు. During the year 1920-21, Government of India allotted land to the farmer Nizam. One of the codnitions stipulated at the time of allotment of land was that the land cannot be alienated to the third party except with the consent of Government of India ఆ భూమిని నేటివ్ ప్రిన్సెస్‌కు ఇచ్చినప్పుడు అమ్మడం అంటూ చేస్తే భారత ప్రభుత్వానికి అమ్మాలని కండిషన్ ఉంది

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— ఆ స్థలంలోనే క్రొత్త గెస్టుహౌస్ కట్టుకోవచ్చును కదా.

శ్రీ జె. వెంగళరావు :— హైదరాబాదు ప్రభుత్వం కాలంలోనే కేంద్ర ప్రభుత్వానికి అమ్మడానికి ఎగ్రీ ఐనాం. వారు తీసుకుంటారు. ప్రక్కనే 5 ఎకరాల చిల్లర సర్వస్ క్వార్టర్సు ఉన్నచోట, అశోకా నెం. 3 రోడ్డులో మనకు ఇచ్చారు. దానిలో క్రొత్తగా గెస్టుహౌస్ కడతారు.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి (గుర్జాల) :— కేంద్రప్రభుత్వానికి అమ్మితే ఎంత వస్తుందని అంచనా?

శ్రీ జె. వెంగళరావు :— 42 లక్షలకు అడిగారు. ఫర్నిచర్‌కు 3 లక్షలు అన్నారు. మనం ఒప్పుకోలేదు. మన పి. డబ్ల్యు వాల్యుయేషన్ ప్రకారం రు. 1,39,89,000 లు ఇవ్వాలని అన్నాం. అది కాకుండా 3 లక్షలు ఫర్నిచర్‌కు కార్పెట్లకు అడిగాము. నెగోషియేషన్స్ దశలో ఉంది. ఒక నెల లోపల సెటిల్ అవుతుంది.

శ్రీ ఎస్. వెంకటరత్నం :— చాలా ఖాళీస్థలం ఉంది నష్టం వస్తుందని ఎడ్మిట్ ఐనది. ఎంత కాలానికి లీజ్‌కు ఇచ్చారు? ఎప్పుడు ఎక్స్‌పైర్ అవుతుంది?

శ్రీ జె. వెంగళరావు :— ఇంత కాలమని లేదు. రిటెన్ ఎగ్రిమెంటు కూడా లేదు హైదరాబాదు ప్రభుత్వం ఇచ్చారు. వారు తీసుకోడానికి ఎగ్రీ అయినారు. రేటు ఫైనలైజ్ అవుతుంది అది కాకుండా వేరే రెంట్స్ కూడా మనకు వస్తాయి.

శ్రీ సి. వి. కె. రావు (కాకినాడ) :— స్థలం నైజాంకు ఇచ్చారు కేంద్ర ప్రభుత్వం అన్నారు. వ్యక్తిగతంగా ఇచ్చారా? నైజాం ప్రభుత్వానికి ఇచ్చారా? నైజాం ప్రభుత్వానికి వస్తే దానికి తరువాత వచ్చిన ఈ ప్రభుత్వానికి హక్కు ఉండాలి. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించకూడదా?

శ్రీ జె. వెంగళరావు :— హక్కు మనకు ఉండబట్టే మీరు అడుగుతున్నారు. నేను చెబుతున్నాను.

శ్రీ సి. వి. కె. రావు :— కేంద్ర ప్రభుత్వానికే ఇవ్వాలి అంటున్నారు ?

శ్రీ జె. వెంగళరావు :—అమ్మితే వారికే అమ్మాలనే కండిషన్‌తోనే ఇచ్చారు.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు :— వేకెంట్ సైట్‌కు వచ్చేది 120 వేలు అంటున్నారు. అది ఎప్పుడు ఫిక్స్ అయినది ? తరువాత ఎన్‌హాన్స్ చేసారా ?

శ్రీ జె. వెంగళరావు :— వేకెంట్ లాండ్ మాత్రమే కాదు, ఇంక్లూడింగు బిల్డింగ్ య. 9-20 సెంట్లు. య. 1-41 సెంట్లలో బిల్డింగ్ ఉంది. మిగతాది ఖాళీ స్థలం. మనకు వచ్చిన తరువాత 1-12-66 లో రు. 1,28,000 లు, ఎక్స్‌క్లూజివ్ ఆఫ్ టాక్సెస్ అండ్ మెయింటెనెన్స్ అని మనం ఫిక్స్ చేసాము.

CONSTRUCTION OF NEW GUEST HOUSE AT NEW DELHI

122—

*7150—Q.–Sri Nallapareddy Sreenivasulureddi:—Will the Chief Minister be pleased to state:

(a) whether the Government of Andhra Pradesh have proposed to construct a new guest house in Delhi.

(b) if so, the estimated expenditure for the same;

(c) the place at which the same will be constructed ; and

(d) the time by which the construction of the same will be completed?

శ్రీ జె. వెంగళరావు :— జవాబు తమకు పంపినప్పుడు ఇన్‌ఫర్మేషన్ లేదు. ఇప్పుడు దానిని మార్చి చెబుతున్నాను. ఈ సైట్ ఇప్పుడే హాండోవర్ అయినది. ఎ. 5-11 సెంట్ల సైటు హాండొవర్ చేసారు. అశోకా రోడ్డు నెం. 3 లో ఇదివరకే సర్వెన్ క్వార్టర్సుకు లక్ష రూపాయిలు పెట్టి కట్టాం. క్రొత్త గెస్టుహౌస్ అక్కడ కట్టాలని ప్రభుత్వం ఆలోచన చేసింది. ఈ వర్క్ ఏప్రెలులో మొదలు అవుతుంది. తిరుపతి దేవస్థానం వారి అడిటోరియం, ఇన్‌ఫర్మేషన్ సెంటర్, లైబ్రరీ, ఆంధ్ర ప్రదేశ్ నుంచి వెళ్లిన వారికి రు. 5 ల రెంటుతో 30—40 గదులు ఉండేట్లు కట్టడానికి తిరుపతి దేవస్థానం వారు ఒప్పుకున్నారు. రాష్ట్రప్రభుత్వంనుంచి, ఇతర కార్పొరేషన్లు నుంచి వెళ్లినవారు అశోకా హోటల్‌లో చాలా ఖర్చు చేస్తున్నారు. సింగరేణి కాలరీస్, నైజాం సుగర్ ఫ్యాక్టరీ వంటి సంస్థలు రాష్ట్ర ప్రభుత్వం కలిసి అక్కడ గెస్ట్‌హౌస్ కడితే బాగుంటుందని నిర్ణయం తీసుకున్నాం. ఆర్కిటెక్టును ఇన్‌వైట్ చేస్తున్నాం ప్లాన్ తయారు చేయడానికి.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— కట్టబోయే గెస్టుహౌస్ అశోకా రోడ్ 8-40 a.m. నంబర్ 3 అంటున్నారు. అశోకా రోడ్ నంబరు 1 లో ఆంధ్రప్రదేశ్ గెస్టుహౌస్ వుంది. దానికి అనుకొని ఈ స్థలము వున్నదా ? ఈ రెండూ ఒకే ఆవరణలోకి వస్తాయా ? దీని అంచనా ఎంత వుంటుందని ఊహిస్తున్నారు ? రాష్ట్రప్రభుత్వము ఎంత పెట్టదలచుకొన్నది ? ఇతర కార్పొరేషన్సుగాని, టి.టి.డి. వారు గాని ఎంత ఇన్వెస్టు చేస్తారు ?

శ్రీ జె. వెంగళరావు :— ఈ రెండూ ఒకటే సైటులో అవుతాయి. ఇది కోటి రూపాయల ప్రాజక్టు. పెద్ద కార్పొరేషన్స్‌ని 5 లక్షలు యివ్వాలన్నాము. దేవస్థానము కొంత పెట్టుకొంటుంది. మిగతాది రాష్ట్రప్రభుత్వం పెట్టుకొంటుంది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— ఎప్పటికి పూర్తి అవుతుంది ?

శ్రీ జె. వెంగళరావు :— ఏప్రిల్‌లో ఫౌండేషన్ వేద్దామని అనుకొంటున్నాము. పూర్తి అవడానికి 2 సం.లు పడుతుంది.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు (అమలాపురం) :— సౌత్ ఇండియన్ స్టయిల్ హోటల్ ప్రైవేటు సెక్టారులో కాని, పబ్లిక్ సెక్టారులో కాని పెడతారా ?

శ్రీ జె. వెంగళరావు :— ఆంధ్రదేశమునుంచి వచ్చినవారిచే నడిపిస్తే ఆంధ్ర ఫుడ్ దొరుకుతుందని పెడుతున్నాము.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ) :— ఆంధ్ర ఫుడ్ పెట్టడం కోసము ఆంధ్ర ప్రాంతీయులకు అద్దెకు యిచ్చే ఆలోచన వుందంటున్నారు. ఇటువంటి మీల్స్ ఏర్పాటు చేయడానికి హోటల్ యజమానులెవరైనా ప్రభుత్వానికి ప్రొపోజల్స్ పంపించారా ? వాటి వివరాలేమిటి ?

శ్రీ జె. వెంగళరావు :— అటువంటిదేమీ లేదు.

శ్రీ ఎ. శ్రీరాములు (ఏలూరు) :— ఈ ప్రశ్నకు సంబంధించిన జవాబును ఇవాళ ఉదయం పత్రికలలో చదివాను. ఈ ప్రశ్నకు జవాబు ఈ హౌస్‌లో ఆన్సర్ చేయవలసివుండగా వాటన్నిటిని ఢిల్లీలోనే ముఖ్యమంత్రిగారు చెప్పి వున్నారు. అది ఎంతవరకు సబబుగా వుంది ?

శ్రీ జె. వెంగళరావు :— ఈ ప్రశ్న ఆన్సరు చేయలేదు. అక్కడ ఆంధ్ర అసోసియేషన్ వారు బిల్డింగ్ కట్టుకోడానికి డబ్బుకావాలంటే మేమే కడతామని చెప్పాను.

శ్రీ ఎ. శ్రీరాములు :— అన్ని క్లాజులను ఆన్సర్ చేశారు. ఇప్పుడు వారు చెప్పినదానికి పత్రికలలో చదివిన దానికి ఏమీ తేడా లేదు.

శ్రీ జె. వెంగళరావు :— ఈ ప్రశ్నకు ఆన్సరు 'నో' అని చదివాను. అప్పటికి ఈ ఆలోచన లేదు.

శ్రీ యన్ వెంకటరత్నం (గుంటూరు-2) :—దీనికి కోటి రూ.లు అవుతుందని, 2 సం.లు పడుతుందని అన్నారు. ఈ లోపల ఉన్న గెస్టుహౌస్‌లో ఎకామొడేషను దొరకక చాల యిబ్బందిగా వుంటున్నది. ఇక్కడనుంచి ఆఫీసర్స్ ( శెయిటింగుకి అని వెళ్లి నెలల తరబడి వుంటున్నారు. కొత్త గెస్టుహౌస్ వచ్చేలోపల ఉన్నదానిలోనె సౌకర్యాలు ఎక్కువ చేయడానికి ఆలోచిస్తారా ?

శ్రీ జె. వెంగళరావు :—వారు చెప్పిన మాట వాస్తవమే. ఉన్న గెస్టుహౌస్‌లో 10+7 = 17 రూమ్స్ వున్నాయి. మంత్రులకు, యమ్. యల్. ఏ లకు, ప్రభుత్వ ఆఫీసర్లకు తప్ప బయటవాళ్లకు ఈ రూమ్స్ యివ్వడానికి వీలు లేదని ఆదేశాలను జారీ

చేశాము. ముఖ్యమంత్రినుంచి స్పెషల్ పెర్మిషన్ వస్తే తప్ప ఎవరు వ్రాసినా అలా చేయడానికి వీలులేదని చెప్పాము. ఉన్న గెస్టుహౌస్‌ని ఇంప్రూవ్ చేయాలని ఆలోచిస్తున్నాము.

శ్రీ యన్. వెంకటరత్నం :— ఆఫీసర్స్ ట్రెయినింగుకి వచ్చి నెలల తరబడి వుంటున్నారు.

శ్రీ జె. వెంగళరావు :— వారిని కూడ అట్లా అలా చేయము.

శ్రీ సి. వి. కె. రావు :— ఈ గెస్టుహౌస్‌లో సాంబారు రుచిగా వుందా? ముఖ్యమంత్రిగారు రుచికరమైన సాంబారు వుండేటట్లు చూస్తారా ?

శ్రీ జె. వెంగళరావు :—ఈ మధ్య సి. వి. కె. రావుగారు వెళ్లలేదనుకొంటాను. ఈ మధ్య బాగానే వుంది.

POLICE FIRING IN MUPPALLA VILLAGE

123—

*6897 Q.—Smt. J. Eshwari Bai (Yellareddy) :—Will the Chief Minister be pleased to state:

(a) whether there was any opening of fire by the Police in Muppalla village in Vinukonda taluq, Guntur District on 17th April without any provocation resulting in the death of more than fifteen persons and injuries to over one hundred;

(b) if so, the reasons for the firing; and

(c) the steps taken to provide relief to the victims?

Sri J. Vengal Rao:—(a) and( b) : It is not correct to say that the Police opened fire in Muppalla without any provocation nor that the opening of fire by the Police resulted in the death of more than fifteen persons and injuries to over one hundred.

The Police opened fire at Muppalla village on 17th April to disperse a riotous mob which attacked the Police and the Taluk Magistrate. As a result of the Police firing, 11 persons died and 33 persons received injuries.

(c) The Government sanctioned Rs. 1,000/- to the families of each of the deceased and Rs. 500/- to each of the injured.

శ్రీ యన్. వెంకటరత్నం :— 15 మంది కాదు 11 మంది చనిపోయారని అన్నారు. అంత గ్రీవస్ సిచ్యుయేషన్ రావడానికి గల కారణమేమి? అసలు తగాదా ఏమిటి ? ఎట్లా డెవలప్ అయినది ?

శ్రీ జె. వెంగళరావు :— అక్కడున్న దేవాలయములో జాతర జరుగుతున్నది. ప్రభను ఎవరు ముందు తీసుకువెళ్లాలనేదానిపైన తగాదా వచ్చినది. ఈ సం.రం మేజిస్ట్రేట్ సెక్షన్ 144 ప్రొమల్గేట్ చేశారు. పోలీసు కూడ అక్కడకు వెళ్ళినది.

15. 20 వేల మంది రావడమువల్ల పోలీసు కంట్రోల్ చేయలేక పోయారు. లాఠీ ఛార్జి చేసినా క్రౌడ్ ఆగలేదు. పోలీసులను, మేజిస్ట్రేట్‌ని చంపే పరిస్థితి వచ్చినది. సాయంత్రము నుంచి తెల్లవారు ఝామువరకు కంట్రోల్ చేయడానికి ప్రయత్నముచేసి తెల్లవారు ఝామున మేజిస్ట్రేట్ ఫైరింగ్‌కి ఆర్డర్ చేయడం జరిగింది.

శ్రీ యమ్. నాగిరెడ్డి :- వారు చెప్పేదంతా వాస్తవానికి విరుద్ధము. పెద్ద గొడవ ఏమీలేకుండానే ఇది జరిగింది. పోలీసులు గుడిలోపలకు వెళ్లి అక్కడనుంచి కాల్చారు. లాఠీ ఛార్జి విషయము కాదు. అసలు ఫైరింగు కాళ్ల దగ్గర చేయాలి. తరువాత గాలిలో కాల్చాలి. అట్లా జరగలేదు. ఎన్ని డెత్స్ వున్నవనేది విచారించారా?

శ్రీ జె. వెంగళరావు :- పూర్తిగా లైట్స్ ఫెయిల్ అయినవి. రాత్రి 10 గంటల నుంచి తెల్లవారు ఝామున 3 గంటల వరకు పోలీసులపైన రాళ్లు విసురుతూ వుంటే తెల్లవారకట్ల 4 గంటలకు ఫైరింగ్‌కి ఆర్డర్ వేయడం జరిగింది.

శ్రీ వంకా సత్యనారాయణ :- జాతీయోద్యమ సందర్భములో బ్రిటిష్‌వారు కాల్పులు జరిపారు. స్వాతంత్ర్యానంతరము జరిగిన ఘటనలలో కూడ కాల్చారు. 11 మంది కాల్పులలో చనిపోయిన ఘటన ఆంధ్రదేశ చరిత్రలో ఎక్కడాలేదు. అసలు ముందు కాళ్ల దగ్గర తగలాలి. గాలిలో కాల్చాలని ఇన్‌స్ట్రక్షన్స్ వున్నాయి. ఇంతమంది చనిపోవడానికి ప్రత్యేకమైన కారణము ఏదైనా వుండి వుండాలి. అందు వల్ల దీన్ని గురించి ముఖ్యమంత్రి గారు విచారిస్తారా?

శ్రీ జె. వెంగళరావు :- ప్రత్యేక కారణము ఏమీలేదు. నేషనల్ మూవ్‌మెంట్స్‌కి ఇతర మూవ్‌మెంట్స్‌కి సంబంధము లేదు. తెల్లవారు ఝాము వరకు పోలీసులను రాళ్లతో కొట్టారు. లైట్స్ లేవు. చీకటిలో కాల్చిన కాల్పులు కాళ్ల మీద గురిపెట్టి ఎవరు కాలుస్తారు.

శ్రీ యమ్. నాగిరెడ్డి :- చనిపోయిన వారి కుటుంబాలకు 1000 రూ.లు ఇచ్చామన్నారు. ఇంకా కొంతమంది కేసులు పెట్టారు. వాటిని విత్‌డ్రా చేసే ఆలోచన వున్నదా?

శ్రీ జె. వెంగళరావు :- ఆ కేసుల విషయము నా దగ్గర లేదు. కాని కేసులు వున్నవి.

## AGRICULTURAL RESOURCES INVENTORY SURVEY EXPERIMENT

124—

*6689-Q.—Sri M. Nagi Reddy:—Will the Minister for Agriculture be pleased to state :

(a) whether the Indian Space Research Organisation and the Indian Councel of Agricultural Resources Inventory Survey Experiment employing aerial remote sensing techniques to asses the crops and other natural resoruces and to study drought characteristics, crop classification ad lan use analysis in Anantapur district ; and

(b) if so, the data prepared and the results obtained?

The Minister for Agriculture (Sri J. Chokka Rao):—(a) Yes Sir.

(b) The details of the data collected are awaited from the Indian Space Research Organiation.

ఎ. అవును.

బి సేకరించిన భోగట్టా వివరాలు భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ నుంచి అందవలసి వున్నవి

శ్రీ యమ్. నాగిరెడ్డి :- ఎప్పటికి వస్తాయి? వచ్చిన తరువాత టేబుల్ పైన పెడతారా?

శ్రీ జె. చొక్కారావు :— పెడతాము.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :— ఇటువంటి ప్రయోగాలు శ్రీకాకుళం, విశాఖ పట్టణం జిల్లాల్లో చేయించే ప్రతిపాదన ఏమైనా వున్నవా?

శ్రీ జె. చొక్కారావు :- దీని ఫలితాలు చూసిన తరువాత అక్కడ ప్రయోగాలు చేయించే విషయము చూద్దాము.

## SCHEME FOR PACKAGE PROGRAMME ON MANGO CITRUS AND PINEAPPLE

125—

*6870 Q.—Sri M. Narayan Reddy (Bodhan):—Will the Minister for Agriculture be pleased to state:

(a) whether the Central Government has sanctioned any centrally sponsored scheme pertaining to package progamme on mango, citrus and pineapple etc., if so, the details thereof: and

(b) the specific measures being taken by the Dept. to increase the plant population per unit area for building up high yield potential in above fruits?

Sri J. Chokka Rao:— (a) and (b) A Statement is placed on the Table of the House.

## STATEMENT PLACED ON THE TABLE

(a) Yes - A scheme for Pakage Programme on Citrus including high density planting and a package programme on mango have been sanctioned by the Government of India as Centrally Sponsored schemes during the year 1975-76. No scheme on pine-apple has been sanctioned by the Government of India.

The Government of India have conveyed their administrative approval for implementation of the scheme for the package progrmme on citrus including high density plantings as a Centrally Sponsored

scheme for the years 1975-79. During 1975-1976 the total cost of th e scheme is Rs. 1.43 lakhs but the expenditure was asked to be limited to Rs. 0.70 lakhs only.

The following satff are proposed under the scheme.

| | | |
|---|---|---|
| 1. | Citrus Development Officer. | Rs. 1100 - 1600 One. |
| 2. | Horticultural Assistant. | Rs. 425 - 700 One. |

The scheme does not provide for any field staff, which is however very essential. Government of India are being addressed for clarification on this aspect. The following are components of the scheme.

| | | |
|---|---|---|
| i) | Development of the new area | 200 hec. |
| ii) | High Density planting in citrus area to be built up by demonstrations (20) | 4 hec. |
| iii) | Area to be covered under rejuvenation programme. | 1500 hec. |

Subsidy on plants material.

| | | |
|---|---|---|
| i) | 50% subject to maximum of Rs. 0.75 per plant for 450 plants for hectare for development of new areas (subject to some limits on the amount of subsidy payable to one individual) | Rs. 67,000/- |
| ii) | Cost of Demonstrations under high density planting in citrus (no. of demonstrations 20) | Rs. 18,000/- |
| iii) | Cost of demonstrations for rejuvenation (no. of demonstrations 30) | Rs. 11,000/- |
| | Pay and allwences of staff | Rs. 47,000/- |
| | The expenditure on the scheme may be restricted to Rs. 70,000/- only) | Rs.1,43,000/- |

The object of the scheme is to popularise package of practices evolved already in the States like Andhra Pradesh, Assam, Meghalaya, Karnataka etc., which grow mandarin in high rainfall conditions. In respect of sweet oranges, the package of parctices as recommended by ICAR can be adopted. The ICAR has not yet communicated the package of practices on citrus. The second object of the scheme is to promote high density of plan'ng in citrus and organise demonstrations and on this basis build up new areas as with suitable incentives. The technique proposed is layingout demonstrations in respect of the above components of the programme.

In respect of mango the Government of India have sanctioned a mount of Rs. 1.26 lakhs for the year 1975-76. The object of the

scheme is to intensify standerdised production and increase the yields through intensive measures on the existing gardens by undertaking plant protection measures for pre and post harvest treatments and organising demonstrations for the dissemination of improved package of practices for stabilising yields. The new planting will be taken up as an area development programme through institutional finances but the meterial to be propogated will be financed from this scheme.

It is proposed to cover 1000 hectars in Andhra Pradesh during 1975-76 under package programme of mango. The scheme contemplates the following items.

(i) Plant protection squad.

(ii) Demonstrations at a rate of Rs. 175/- per each demonstration 0.2 hectares each.

(iii) Building insitu - Rs. 125/- per hectare.
The following staff are provided :

| | | |
|---|---|---|
| (a) | Mango development Officer | one. |
| (b) | Horticultural Assistant for each district. | one. |
| (c) | Field man for every 200 hectares. | one. |

Answer: (b)

In the recent year the plant population per acre in citrues especially of acid lime is advocated by the Department to be increased from traditional 70 plants to 100 to 120 for registering high yields per acre. A scheme relating to this has been very recently sanctioned for the current year by the Government of India.

In respect of Mango the work of maximising the yields by increasing plant population has been initiated at Fruit Reaserch Station, Sangareddy, and efforts are being made to locate dwarifing root stock which helps in havihg more plants per unit area. The work on the project is taken up at Fruit Reaserch Station, Sangareddy.

గౌ. సభ్యుడు :—మామిడి చెట్ల పెంపకం కోసము ఇన్‌సెంటివ్‌గా కల్టివేషన్ 8-50 a. m.
గురించి గవర్నమెంటు ఆఫ్ ఇండియా నుంచి కొంత డబ్బు కేటాయింపబడింది అన్నారు. ఆ డబ్బులో యిపుడు ఎంత ఖర్చుపెట్టారు. అది ఎంతవరకు ఇంప్లిమెంటు చేయడము జరిగింది ?

శ్రీ జె. చొక్కారావు :—ఈ సంవత్సరము ఇచ్చినటువంటి దానిలో ఒకటి రెండు స్కీములు 70 వేలు, 1,26,000 స్కీములకు సంబంధించి ఏ ఏ కార్యక్రమాలు తీసుకోవాలి అనేటటువంటిది ఉన్నాయి. ఆ స్కీము విషయములో యిపుడు ఎంత ఖర్చు అయినది వివరాలు నాదగ్గర లేవు ఇపుడు ఫయినాన్షియల్ ఇయర్‌లో కంప్లీట్‌గా ఖర్చు అవుతుంది అని విశ్వసిస్తున్నాము.

శ్రీ ఎం. నాగిరెడ్డి :—యీ స్టేటుమెంటులో 1.43 లక్షల స్కీములో 70 వేల మాత్రము మంజూరు అయినట్లు చెప్పారు. ఇందులో ఉద్యోగస్తులకు ఇతర ఆఫీసర్లకు పదకొండు వందలు నుంచి 425 నుంచి 475 రూపాయలు జీతాల క్రింద యిస్తుంటే యీ 70 వేలు జీతాలకు సరిపోతుంది. అందువల్ల మొత్తము జీతాలకు ఎంత; రైతులకు యిచ్చే సబ్సిడీ క్రింద ఎంత డబ్బు కేటాయించారు అనేటటువంటిది యిక్కడ నా ప్రశ్న. ఈ మామిడి చెట్టుకు ఒక్కొక్కదానికి 75 పైసలు చొప్పున సబ్సిడీ యిస్తామన్నారు. అక్కడ వెయ్యి హెక్టార్ల మామిడి తోటలు వేసారు. సంగారెడ్డిలో రీసర్చి చేస్తున్నారు. అందువల్ల స్టాఫ్ జీతాలు అనేటటువంటిది కాకుండా రైతులకు చెట్టుకు ఎంత యిచ్చారు? చెట్టుకు 75 పైసలు యివ్వాలన్నారు. మరి ఎన్ని చెట్లకు యిచ్చారు. స్టాఫ్ కొరకు ఎంత యివ్వడము జరిగింది.

శ్రీ జె. చొక్కారావు :—ఆ స్కీము వ్రాతపూర్వకముగా 1.43 వేలు. 1976 లో సబ్సిడీ యివ్వవలసినదే. ప్రదర్శనకు వివరాలు ఉన్నాయి. కనుక కేంద్ర ప్రభుత్వము వారి స్కీములు 70 వేలకు పరిమితము చేసారు. ఒక స్కీము సస్య రక్షణకు, రెండవది ప్రదర్శనలు నిర్వహించడానికి స్టాఫ్ జీతాల కొరకు ఉంది. స్టాఫ్ జీతాలు లేకుండా పని జరుగదు గదా? కాని కేంద్ర ప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వము కూడా యీ విషయములో కృషి చేస్తున్నారు.

శ్రీ ఎం. నాగిరెడ్డి :—స్టాఫ్‌కు 70 వేలు పరిమితము చేసారు. స్టాఫ్ ఖర్చు ఇతర ఆఫీసరులకు 1100 ఒకరికి 700 ఒకరికి మొత్తము 47 వేలు ఖర్చులన్నారు. 50 వేల స్టాఫ్‌కు పోతే 20 వేలు ఉంటాయి. కాని ఇంకా స్టాఫ్ వెయ్యాలన్నారు. స్టాఫ్ వేస్తే 20 వేలు దానికి సరిపోతుంది. ఇక చెట్లకు 75 పైసలు చొప్పున మొత్తము 67 వేలు ఎప్పుడు ఖర్చు పెడతారు? చెట్టుకు 7.5 చొప్పున యిస్తున్న సబ్సిడీ రైతులకు ఎంత యిచ్చారు, ఎవరికి ఎంత ఖర్చు అయింది.

శ్రీ జె. చొక్కారావు :—అధ్యక్షా దానియొక్క వివరాలు యింతవరకు నాకు తెలియదు. ఫైనాన్షియల్ యియర్‌కు మాత్రము ఖర్చు అవుతుంది అని మొదలు చెప్పాను.

## Production of Coloured Cotton

126—

*6798 Q.— Sri G. Kotaih — Will the Minister for Agriculture be pleased to s ate;

(a) whether any efforts have been made to evolve plants to produce coloured cotton in the Agricultural research centres in our state ;

(b) if so, the various colours of cotton for the production of which the plants were evolved ; and

(c) if not whether research will be done in this regard ?

Sri J. Chokka Rao(a) :—Efforts have been made from 1920-55 for the improvement of Coconada Cotton (Desi group) the Tint of which variety has a natural tint varying from drab to reddish brown. The Coconada Cottons are grown under rain-fed conditions. Besides this no work was taken up to produce coloured Cottons.

(b) As a result of selection work in the improvement of Cocanada varieties, Coconadas 1 and 11 were evolved. Besides this, no other coloured Cotton varieties been evolved-

(c) As Irrigated cottons with superior fibre characters belonging to American group (white linted) are now preferred, Further research on coloured Cotton is not contemplated.

ఎ : కాకినాడ దేశీయ ప్రత్తి అభివృద్ధి ప్రోజెక్టుకు 1920–55 వరకు కృషి జరుపబడుతుంది. దానిరంగు సహజ వర్ణములో అంటే పీలి రంగుగాను, గులాబి రంగుగాను ఉంటుంది. ఈ ప్రత్తి రకాలు భూములలో పండిస్తారు. ఇంతకు మించి వివిధ రంగుల ప్రత్తి ఉత్పత్తికి ఎక్కడా కృషి జరుపబడడములేదు.

బి : రెండవది ఏమిటంటే అభివృద్ధి ఫలితముగా కాకినాడ ఒకటి రెండు రకాలు రూపొందించబడ్డాయి. ఇవికాక యింకా యితర రకాలు రూపొందించబడుటలేదు.

సి : ఇది అమెరికా గ్రూపు తెల్ల ప్రత్తి విత్తనాలతో నాణ్యతగల భూములలో ప్రత్తి నీటిపారుదల గల భూములలో పండిస్తున్నారు. యీ ప్రత్తి పరిశోధన చేస్తే వస్త్రాలు గిరాకీగా ఉన్నందువల్ల యింకా పరిశోధన జరిపే ఉద్దేశ్యములేదు.

శ్రీ పాగా పుల్లారెడ్డి (గద్వాల్) :—వస్త్రాలు రంగు పోతోంది అంటున్నారు. ఇటీవల రష్యాలో ఖజక్‌స్తాన్‌లో ఆకుపచ్చ, నీలం ఎరుపు ప్రత్తి ఉత్పత్తి చేసారు. అక్కడ వ్యవసాయ క్షేత్రాలలో పెంచిన ఆ ప్రత్తి విత్తనాలు దేశములో వ్యాపింప చేస్తారా ? మినిష్టరుగారు దీనికి కృషి చేస్తారా ?

(జవాబులేదు.)

శ్రీ కూడిపూడి ప్రభాకరరావు :—మినిష్టరుగారు లేదంటున్నారు. ఖజక్‌స్థాన్ వ్యవసాయ క్షేత్రాలలో పండించే ప్రత్తి పరిశీలనకుగాను భోగట్టా సేకరించుటకు మన రాష్ట్రం నుంచి ఎవరినైనా పంపిస్తారా ?

శ్రీ జె. చొక్కారావు :—పంపించాలంటే చాలామందే ఉన్నారు. పంపిస్తే ఉపయోగకరముగానే ఉంటుంది. కాని యీ ప్రశ్నకు యిక్కడ తావులేదు.

### CAUSEWAY TO ZURRERU RIVER AT KRISHNAGIRI

127—

*6433 Q.—Sri Gamago (Koilkunlta).—Will the Minister for Medium Irrigation be pleased to state :

(a) whether it is a fact that the estimates for construction of a causeway to Zurreru River at Krishnagiri in Banaganaplli Taluk have been prepared for Rs. 1,46,000 in C.E. I. No. 195/71-72 dated 16-12-71 ; and,

(b) if so, whether the tenders for the said work have been called for ?

The Minister for P. W. D. (Sri Ch. Venkat Rao (Deputising) the Minister for Medium Irrigation):—

(a) An estimate of for Rs. 1,44,000/- was sanctioned in 1971. This has been revised to Rs. 2,37,400/- adopting current S. S. Rs. in 1976.

(b) Yes Sir.

శ్రీ వంకా సత్యనారాయణ :—ప్రశ్న ఏమిటంటే ఎమౌంటు ఎంత ఎలాటు
9.00 a m అయిందని. టెండర్లు పిలిపించారు అన్నారు. 1976 వరకు టెండర్లు యాక్సెప్ట్ చేసారా ?

శ్రీ సి. హెచ్. వెంకటరావు :—మొత్తము ఎమౌంటు టెండర్సు పిలవడము జరిగింది. తరువాత డబ్బులేక కొంత జాప్యము జరిగింది. 1972 నుండి పని జరుగలేదు. 1971 లో ఎస్టిమేటు శాంక్షన్ చేయడము జరిగింది. రాయలసీమ డెవెలప్‌మెంటు ఫండ్సు నుంచి డబ్బువస్తే తరువాత శాంక్షన్ చేయాలన్నారు. కాని ఆ మొత్తము కూడా రావడములేదు. 2 టెండర్లు వచ్చాయి. ప్రజల దగ్గర నుండి రిప్రజంటేషన్ వచ్చిన తరువాత మేము యిప్పుడు యీ పనిని చేపట్టడానికి ఆలోచిస్తున్నాము. అందుచేత యిప్పుడు టెండర్సు ప్రస్తుత రేటు ప్రకారము 2,37,000లకు టెండర్సు పిలిచాము. ఇప్పుడు పనిని ప్రారంభించడానికి పూనుకుంటున్నాము.

శ్రీ వంకా సత్యనారాయణ :—1971 – 76ల మధ్య ఒక లక్ష ఎస్టిమేటు వేసారు. 76లో 50 వేలు ఎస్టిమేటు వేసారు. 75,76లో ఈ టెండర్లకు 71–72 టెండర్లకు మధ్య పిలవలేదు. ఇట్లా పిలవక పోవడానికి కారణము ఏమిటి ? ఇప్పుడు రెట్టింపు అయిందికదా, దీనికి బాధ్యులు ఎవరు ?

Mr. Speaker :—Because there was no provision, they did not call for the tenders.

TREE PATTAS TO THE RYOTS

128—

*6321 Q.— Sri Pellakuru Ramachandra Reddy (Kovur):— Will the Minister for Revenue be pleased to state:

whether the Government will consider to grant tree pattas to the ryots free to cost for the trees grown by them on the boarders of their lands?

The Minister for Revenue (Sri P. Narsa Reddy) :—No, Sir.

శ్రీ వంకా సత్యనారాయణ :— అధ్యక్షా, మంత్రిగారు నా ప్రశ్నకు నో సార్ అన్నారు. లాండు రిఫారమ్సు తీసుకొని ఒక్కొక్క వ్యక్తికి మూడు పట్టాలు చొప్పున యివ్వాలని నేను మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఒక్కొక్క వ్యక్తి వేల కొలది కొబ్బరికాయల చెట్లు వెస్టరన్ డెల్టాలోను సెంట్రల్ డెల్టాలోను యీస్టరన్

డెల్టాలోను గోదావరి డెల్టాలోను తమ రోడ్లు ప్రక్క వేలకొలది కొబ్బరి చెట్లు పెడుతున్నారు వేలకొలది పట్టాలు యిస్తున్నారు. ప్రభుత్వము వారు దానికి పట్టాలు యిస్తున్నారు. ఈ విషయములో హరిజనులకు ప్రయారటీ బేసిస్ యివ్వడానికి ఆలోచిస్తారా ?

*శ్రీ పి. నర్సారెడ్డి :— పట్టాలు లీజులకు యివ్వడము లేదు. లీజు మీద చెట్టు పట్టాలు యిస్తున్నాము. చెట్టు పెంచుకోవడానికి—

శ్రీ వంకా సత్యనారాయణ :— ఇపుడు ఒక ప్రశ్న వస్తోంది. నేను ఉన్నాను అనుకోండి. రోడ్డు ప్రక్కన చెట్టు నాటుకోవడము జరిగిన తరువాత అధికారులు నాకు పట్టాలు యివ్వడానికి రికమెండు చేస్తున్నారు. అట్లాగే వేలాది ఎకరాలు కొబ్బరి చెట్లు నాటి రికమెండేషన్లు సంపాదించుకుంటున్నారు. కాబట్టి యీ పట్టాలు యివ్వడములో ఒక లిమిట్ పెట్టి 10 ఎకరాలో, 15 ఎకరాలో లిమిట్ పెట్టకపోతే పేద ప్రజలకు దీనిమీద పట్టాలు యిస్తే వారికి జీవనోపాధి ఉంటుంది. అందువల్ల యీ విషయంలో ప్రభుత్వమువారు పేద ప్రజలకు న్యాయము జరిగేటట్లు చూస్తారా ?

*శ్రీ పి. నర్సారెడ్డి :— అప్లయి చేస్తే చిన్నవారికి ప్రయారిటి యిస్తాము. అప్లయి చేయకపోతే మొదట ఎవరినుండి వస్తే వారికి యివ్వడం జరుగుతుంది. దట్ యీజ్ ఓన్లీ లీజ్. వారి దగ్గఱ మేము కలక్టు చేస్తాము It is not as if we are giving it free of cost.

శ్రీ వంకా సత్యనారాయణ :— గైడ్ లైన్సు యివ్వమంటున్నాము.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు : — అధ్యక్షా. ప్రభుత్వం యొక్క పాలసీ ప్రతి ఒక మనిషి యొక్క పాతాలి అని చెబుతున్నారు. పరిస్థితులు ప్రభుత్వ దృష్టికి తెచ్చాము, కాబట్టి రీకన్సిడరు చేసి వేకంట్ సైట్స్‌లో పాతుకోడానికి ప్రభుత్వం పర్మిషను ఎందుకు యివ్వకూడదు. వారి స్వంత ఖర్చులతో వారు పాతుకుంటారు, నేషనల్ యింటరెస్టులో మనకు కావాలిగదా.

*శ్రీ పి. నర్సారెడ్డి :— డబ్బు కలక్టు చేయడం కూడా నేషనల్ యింటరెస్టులోనే-స్టేటు యింటరెస్టులో-చెట్లు పెంచినందువల్ల వారి నుండి డబ్బు తీసుకుంటాము. చెట్టుకు అయిదు రూపాయల చొప్పున-అలా అయితే అభ్యంతరం లేదు.

## Financing The Backward Class People For Construction of Houses in Rural Areas

129—

*7401 Q.—Sri P.V. Ramana (Anakapally):—Will the Minister for Power be pleased to state :

(a) whether there is any proposal to finance the Backward class people for construction of Houses in Rural areas, at Rs, 5,000 per house from L. I. C, Funds ; and

(b) if so, whether this programme is included in the list of activities of Backward Classes Finance Corporation ?

The Minister for Power (Sri G. Rajaram) :—(a) No, Sir.

(b) Does not arise.

శ్రీ పి.వి. రమణ :— అధ్యక్షా, ఇప్పుడు ఆలోచన లేకపోవచ్చు, యింత వరకు హరిజనులకు హౌస్ సైట్సు యిచ్చినప్పుడు బేక్‌వర్డు క్లాసెస్ వారికి 25% ఇస్తున్నారు తప్ప బేక్‌వర్డు క్లాసెస్ వారికి యిండ్లు కట్టుకోడానికి ఏమి యివ్వడం లేదు. అది ప్రభుత్వ కన్సిడరేషనులో వుంది, వారికి లోన్సుగా యివ్వ డానికి యిప్పుడైనా ఆలోచిస్తారా ?

శ్రీ జి. రాజారాం :— వెనుకబడిన జాతుల కొరకు ప్రత్యేకంగా హౌస్ సైట్సు ఎక్వయిర్ చేయడానికి ప్రతిపాదనలు ప్రభుత్వ ఆలోచనలో వున్నవి.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :— అధ్యక్షా, రమణగారు అడిగిన ప్రశ్న. ఇండ్లు కట్టుకోడానికి ప్రభుత్వం సహకారం యిస్తుందా అని అడిగారు, మీరు భూమి ఎక్వయిర్ చేయడానికి ప్రతిపాదనలు ఆలోచనలో వున్నవి అన్నారు, ఆ యిచ్చేటటు వంటి భూమిపై యిండ్లు కట్టుకోడానికి బేక్‌వర్డు క్లాసెస్ వారికి వారి కార్పొరేషను ద్వారా గాని లేక ఎల్. ఐ. సి. ద్వారా గాని కనీసం యింటికి అయిదు వేల చొప్పున అప్పు యిచ్చే ఆలోచన చేస్తారా ?

శ్రీ జి. రాజారాం :— బేక్‌వర్డు క్లాసెస్ ఫైనాన్స్ కార్పొరేషను అధ్వర్యములో యిండ్లు కట్టించే సమస్య వుత్పన్నం గాదు. తమకు తెలుసు, రాష్ట్రములో షెడ్యూల్డ్ కాస్ట్సు, షెడ్యూల్డ్ ట్రైబ్స్, డీనోటిఫైడ్ ట్రైబ్స్ వారికి రు. 1800 చొప్పున ఇండ్లు కట్టుకోడానికి, 55,546 యిండ్లకు పది కోట్ల రూపాయలు యివ్వడం జరిగింది. ఖర్చు అయిపోయింది. అందులో నుండి 20 శాతం బేక్‌వర్డు క్లాసెస్ వారికి కేటా యించడం జరిగింది. బేక్‌వర్డు క్లాసెస్ జి.ఓ. రాష్ట్రములో రద్దు చేయడం వల్ల అది వుపయోగకరంగా లేకపోయింది హౌస్ సైట్సు యిచ్చిన తరువాత ఒకవేళ ఒక హౌసింగు సొసైటీగా ఏర్పాటు చేసుకుంటే దాని ద్వారా, వేరే సొసైటీస్‌కు వేరియస్ యినిస్టిట్యూషన్సు, బ్యాంక్స్, ఎల్.ఐ.సి.ల నుండి హౌసింగు బోర్డు నుండి ఎలాగైతే లోన్సు యిస్తున్నారో. వారికి కూడా లోన్సు అందజేయడానికి అవకాశం వుంది.

శ్రీ జి. కోటయ్య :—అధ్యక్షా, బేక్‌వర్డు క్లాసెస్‌కు చెందినవారు పాపులేషనులో నూటికి 40 మంది వున్నారు, యీ విషయం వచ్చినప్పుడల్లా మంత్రిగారు షెడ్యూల్డ్ కాస్టుకు షెడ్యూల్డ్ ట్రైబ్స్‌ను కంపేరు చేసి చెబుతున్నారు, వారికి యిండ్లు యివ్వ వలసిందే, ఒప్పుకుంటాను, కాని 40 శాతముగా వున్న వీరికి యిండ్ల స్థలాలు యివ్వడములోగాని యితర సహాయం చేయడములో గాని చాలా ఉదాసీన భావం ఏర్పడుతున్నది, యిప్పటికైనా తగిన శ్రద్ధ తీసుకొని యిండ్ల స్థలాలు యిప్పించడమే గాదు యిండ్లు కట్టుకోడానికి సహాయం చేయడానికి తగిన శ్రద్ధ తీసుకుంటారా ?

శ్రీ జి. రాజారాం :— అదే మనవి చేశాను, హరిజనులకు యిచ్చేదానిలో 25 శాతం బి.సి. వారికి యిస్తున్నాం, యింతవరకు కూడా. ప్రత్యేకంగా కొన్ని సైట్స్ ఎక్వయిర్ చేసి బి.సి. వారికి యివ్వాలన్న ప్రతిపాదన ప్రభుత్వ ఆలోచనలో వుందని చెప్పాను.

శ్రీ జె. వెంగళరావు:—ఇప్పుడు మన రాష్ట్రములో అదిలాబాదు, హైదరాబాదు జిల్లాలలో బ్యాకువర్డు క్లాసెసేగాదు, ల్యాండులెస్ పర్సన్స్‌కు హౌస్‌సైట్సు యిచ్చే స్కీము వుంది. ఆ సెంట్రల్ గవర్నమెంటు స్కీము వస్తే మిగతా జిల్లాలకు కూడా ఆలోచన చేస్తాం.

శ్రీ సి. వి. కె. రావు :—బ్యాకువర్డు క్లాసెస్‌ను ఉద్ధరించడానికి ఏమి కార్యక్రమాలు తీసుకున్నారో చెప్పగలరా ?

శ్రీ జి. రాజారాం :—అధ్యక్షా, ఒకటి గాదు, చాలా కార్యక్రమాలు తీసుకున్నాం. బడ్జెటు సమస్య వచ్చినప్పుడు మనవి చేస్తాను.

శ్రీ వంకా సత్యనారాయణ :—హైదరాబాదు, యింకొక జిల్లాకో సెంట్రల్ గవర్నమెంట్ స్కీము - ఆర్థికంగా వెనుకబడిన ల్యాండులెస్ పూర్‌కు హౌస్‌సైట్సు స్కీము అమలు జరిపారు, రాష్ట్రమంతా అమలు జరుపడానికి గతములో అన్ని జిల్లాలనుండి ఇన్ఫర్మేషను కావాలంటే లక్షోపలక్షలమంది అప్లికేషన్సు పెట్టుకున్నారు. ముందు ఒక జిల్లాలో చేశారు. తరువాత రెండు జిల్లాలకు కన్‌ఫైన్ చేశారు. సెంట్రల్ గవర్నమెంటు స్కీము వుంటే హెవీ ఎలాట్‌మెంట్సు వుంటాయి. రాష్ట్రమంతటా వర్తింప చేయడానికి చేస్తే పెద్ద ప్రాబ్లం సాల్వ్ చేసినట్లు అవుతుంది.

శ్రీ జె. వెంగళరావు :— ఈ స్కీము వున్నంతవరకు యితర రాష్ట్రాలవారు వాడుకున్నారు. ఫోర్త్ ప్లానుతో ఎండ్ అయిపోయింది. అప్పుడు మనము వేరే వ్యవహారములో నిమగ్నమై వున్నాము. మనము ఉపయోగించుకోలేకపోయాము. యితరులు అందరు ఉపయోగించుకున్నారు. యిప్పుడు అది డ్రాప్ అయింది.

శ్రీ వంకా సత్యనారాయణ :—వేరే వ్యవహారం అంటే ఏమిటి ? అర్థం కాలేదు.

శ్రీ జె. వెంగళరావు :—అప్పుడు మనము అడుగలేదు. కొంత మనకు ఇబ్బంది వచ్చింది.

డా. ఎం. ఆర్. దీన్ (విశాఖపట్టణం-1) :—అధ్యక్షా, బ్యాకువర్డు క్లాసెస్ వారి యిండ్లు కాలుతూ వుంటాయి, కనీసం వారికి రుణాలు అయినా యిస్తారా ?

శ్రీ జె. వెంగళరావు :—ఇండ్లు కాలడానికి బ్యాకువర్డు, ఫార్‌వర్డు అని లేదు, నిప్పు ముందు చావు ముందు బ్యాకువర్డు, ఫార్వర్డ్ అని లేదు, అందరు సమానమే.

* శ్రీ బి. రామశర్మ (దేవరకొండ) : — అధ్యక్షా, గ్రామాలలో హరిజనులకు, గిరిజనులకు ఇస్తామన్నారు. అన్ని గిరిజనులకు, హరిజనులకే గాని మాకు ఏమీ లేదా అని బ్యాకువర్డు క్లాసెస్ వారు ప్రభుత్వం మీద వత్తిడి చేస్తున్నారు. దానిని పురస్కరించుకుని అన్ని జిల్లాలలో వెనుకబడిన తరగతులవారికి యిండ్ల కొరకు స్థలాలు యిప్పించడానికి వెంటనే కార్యక్రమం నిర్ణయిస్తారా ?

శ్రీ జె. వెంగళరావు :—ప్రయారిటి బేసిస్ వుంటుంది, మొదట షెడ్యూల్డ్ ట్రైబ్స్‌కు హరిజనులకు అయిన తరువాత వారికి వస్తుంది.

శ్రీ యం. నాగిరెడ్డి :—అధ్యక్షా, 25 శాతం బ్యాకువర్డు క్లాసెస్‌వారికి యిచ్చామన్నారు. కాని అది నూటికి 90 చోట్ల అమలు జరుగలేదు. తప్పనిసరిగా ఆ 25

కాతం బి. సి. వారికి ఎకనామికలీ బ్యాకువర్డుక్లాస్ వారికి అంటే ల్యాండ్‌లెస్ పూర్‌కి, అటువంటి వారికి యివ్వాలనే విషయముపై ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేస్తుందా ? ఇప్పుడు మంత్రిగారు చెప్పారు. 28 లక్షల చిల్లర సెంట్రల్ గవర్నమెంటు స్కీము అప్పుడు వినియోగించుకోకుండా ఆటంకాలు కలిగినటువంటి దానికి కారణాలు ఏమిటి? అట్లా చేసిన వారిపైన వెంగళరావుగారి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుంది ?

శ్రీ జె. వెంగళరావు :— మేము చేసింది ఏమీ లేదు. మేము రాకముందు జరిగినటువంటిది.

శ్రీ యం. నాగిరెడ్డి :— అప్పుడు మీరు మంత్రిగా వున్నారు.

శ్రీ జె. వెంగళరావు : — అప్పుడు ప్రెసిడెంటు రూలు వుంది. ఆంధ్ర ఎజిటేషను వచ్చింది. అందులో అలాంటిది ఆంధ్ర ఏరియాలో లేదు, తెలంగాణాలో వుండినది. ఆ బాధలన్నింటి వల్ల మనము కోల్పోయాము.

శ్రీ వి.బి. తిరుమలయ్య (వికారాబాద్) :—అధ్యక్షా, హరిజనులను, గిరిజనులకు వేకర్ వర్డుక్లాసెస్ వారికి హౌస్ సైట్సు పట్టాలు యిస్తున్నారు, కాని అవి పంపకం కావడం లేదు, వెంటనే ప్లాట్సు క్రింద చేసి వారికి యిస్తే బాగుంటుంది.

శ్రీ జి. రాజారాం :— తమ అందరికి తెలుసు, యీ మధ్యన చాలా పెద్ద ఎత్తున పంపిణి జరిగింది, అనేక చోట్ల మంత్రులు, యితరులు, కలక్టర్లు స్వయంగా వెళ్ళి హౌస్ సైట్సు కొరకు పట్టా సర్టిఫికెట్సు అందజేయడం జరిగింది. ఇంకా యీ కార్యక్రమం జరుగుతున్నది.

## Lease of Vents of the Railway overbridge at Eluru

130—

*6306 Q.—Sri A. Sreeramulu (Eluru) : —Will the Minister for Public Works Department be pleased to state :

(a) whether the Sri Krishna Jute Mills, Eluru has applied for lease of vents of the Railway overbridge at Eluru ; and

(b) if so,whether the request has been complied with and the lease amount fixed by the Government ?

The Minister for Public Works (Sri Ch. Venkata Rao) —
(a) Yes, Sir.

(b) No Sir.

Sri A. Sreeramulu:—When was the request made by Sri Krishna
9-10 a. m. Jute Mills, and what exactly is the difficulty in solving this problem?

శ్రీ సిహెచ్. వెంకట్రావు :— 1973 లో వారు కావాలని అప్లయి చేశారు. గవర్నమెంటు నిర్ణయించిన రేటుకు వారు తీసుకోలేదు, వారు 350 రూపాయలకు

కావాలన్నారు. మొత్తం 46 సెంట్స్ ఉన్నాయి. అందులో 20 సెంట్స్ వారు కావాలన్నారు. గవర్నమెంటు నిర్ణయించిన రేటు 486 రూపాయలు అయింది. అది 50 పర్సెంటు కన్సెషన్ మీద యిచ్చింది. దానిని వాళ్ళు యాక్సెప్టు చేయము అంటే, వాళ్ళకు యివ్వలేదు.

శ్రీ వంకా సత్యనారాయణ :— ఈ కృష్ణా జనపనార మిల్లు అనివారు పెద్ద కోటీశ్వరులు. వారికి అంత తక్కువ రేటుకు యిచ్చేదానిని ప్రజలకు అంత చౌకగా యిస్తామని ప్రకటన చేస్తే ప్రభుత్వానికి ఎక్స్‌పెన్సు చేసినదాని కంటె యెక్కువ వస్తుంది కాబట్టి అది టాం టాం ద్వారా యిస్తామని తెలియ పరచారా ? తెలియ పరచకపోతే తెలియపరుస్తారా ?

శ్రీ సి హెచ్. వెంకట్రావు :— ఇప్పుడు ప్రభుత్వం యినస్ట్రిక్షన్స్ యిచ్చింది. డిపార్టుమెంటుకు అవసరమయినవి యేవైతే ఉన్నాయో వాటిని ఉంచుకోమని, మిగిలినవి రోడ్స్ అండ్ బిల్డింగ్స్‌కు సెంట్స్ యెక్కడో ఉన్నా అక్కడ పబ్లిక్ ఆక్షన్ చేసి తీసుకోమని చెప్పాము.

శ్రీ సి.వి.కె. రావు :— ఈ ఓవర్ బ్రిడ్జు వ్యవహారం వచ్చింది కాబట్టి, అది యెక్కడ నిర్మించబడుతోంది చెబుతారా ? కాకినాడలో ఓవర్ బ్రిడ్జు యెప్పుడు పూర్తి అవుతుందో చెబుతారా ?

శ్రీ సి హెచ్. వెంకట్రావు :— వేరే ప్రశ్న.

శ్రీ బి. రామశర్మ :— ఇప్పుడు యీ కౌలుకు యిచ్చే విషయంలో రైల్వే ట్రాక్ వెంబడి వేస్టు లాండు చాలా ఉంది అనవసరంగా వాళ్లు దానిని ఎక్వయిర్ చేసి పెట్టుకున్నారు. దానిని కల్టివబుల్ లాండ్‌గా కోరేటటువంటి రైతులకు కౌలుకు యిచ్చే ప్రయత్నం చేస్తారా ? ఎందుచేత నంటే అక్కడ వేలకొలది యకరములు భూమి ఉంది

శ్రీ సి హెచ్. వెంకట్రావు :— అది స్పెసిఫిక్‌గా గౌ. సభ్యులు రిప్రజంటేషన్ యిస్తే మేము రైల్వే అథారిటీస్‌ని కన్సల్ట్ చేస్తాము.

FORMATION OF A NEW TANK ACROSS VAVILA VAGU

131—

*6377-Q .—Sri Pellakuru Ramachandra Reddy:—Will the Minister for Minor Irrigation be pleased to state ;

(a) whether there is any representation from the villagers of Nagambotpolam, Darsi Taluk, Prakasam District for formation of a new tank across Vavila vagu, and

(b) if so, whether it has been investigated and estimates prepared for the preposed ayacut?

Sri Ch. Venkata Rao.:— (a & b) Yes, Sir.

PROHIBITION OF ARRACK SALE IN ANDHRA PRADESH

132—

*7486 Q.- Sarvasri P. V· Ramana and Nallapareddi Sreenivasul Reddi:—Will the Minister for Excise be pleased to state:

(a) whether there is any proposal to prohibit Arrack sale in Andhra Pradesh ;

(b) if so, from what date ;

(c) the probable loss of revenue thereon ; and

(d) the manner in which the loss is proposed to be made good ?

The Minister for Excise Sri V. Purushotham Reddy:—(a) No such proposal is under consideration at present, Sir. (b) ; (c) & d Does not arise.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :— ఇప్పుడు ఎకు సమాధానం చెబుతూ మంత్రిగారు మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టినటువంటిది ఆలోచనలో ఉంది అంటున్నారు.

శ్రీ వి పురుషోత్తమరెడ్డి :— లేదు.

శ్రీ వంకా సత్యనారాయణ :— దీని విషయంలో సెంట్రల్ గవర్నమెంటు కొన్ని గైడ్ లైన్సు యిచ్చింది. అది 12 పాయింటు ఫార్మలా. ఆ 12 పాయింటు ఫార్మలా ప్రకారం మన స్టేట్ గవర్నమెంటు తీసుకున్న నిర్ణయాలు యేమిటి ? దానిని యింప్లిమెంట్ చేయడము కోసము యేమైనా ఉందా? డేట్ యేమైనా నిర్ణయించిందా?

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి :— వారు యిచ్చిన ఆదేశం ప్రకారం తూచా తప్పకుండా పాటిస్తున్నాము.

శ్రీ జె. వెంగళరావు : — నిషేధించే సమస్య లేదన్నారు. కాని 12 పాయింట్ ఫార్ములా. అమలు జరుగుతోంది.

శ్రీ కడియూడి ప్రభాకరరావు :—ఎక్సైజ్ ఆక్షన్ వల్ల మనకు వచ్చే యిన్కం ఎంత ? ఆక్షన్ వల్లనే కాకుండా యీ ఫ్యాక్టరీస్ నుంచి వచ్చేటటువంటి మొత్తం ఎక్సైజ్ ఇన్కం యెంత ?

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి :— మొత్తం దీని ఆదాయం 83 కోట్ల 74 లక్షల రూపాయలు.

9-20 a.m. శ్రీ వంకా సత్యనారాయణ :—మనకు మొత్తం 83 కోట్ల 74 లక్షలు రూపాయలు వచ్చినప్పుడు గ్రామాలలో యెక్కువగా త్రాగేవాళ్లు పేదవాళ్లే గవర్నమెంటు సారా కనుక పెద్దవాళ్లు పెద్ద సారా త్రాగుతారు. అటువంటప్పుడు యింత ఆదాయంతో పంచాయితీల డెవలప్‌మెంట్‌కు కొంత డబ్బు ఏర్‌మార్క్ చేసి ఆ డబ్బును కేటాయించడము కోసం ప్రభుత్వానికి యేమైనా ఆలోచన ఉందా ?

శ్రీ జె. వెంగళరావు :—ప్రభుత్వానికి సారా నుంచి వచ్చేది ఫారెస్టు నుంచి వచ్చేది, రెవెన్యూ నుంచి వచ్చేది మొత్తం ఆ పద్దు అంతా ఒకటే వస్తుంది. ఆ పద్దు నుంచే వాళ్లకు యివ్వవలసింది యిస్తాము.

* శ్రీబి. రామశర్మ :—12పాయింట్ ప్రోగ్రాంలో దీనిని యే మేరకు వీలైతే ఆ మేరకు తగ్గించాలనే సందర్భంలో గ్రామాలలో ఉన్న లైసెన్సు దుకాణం ఒకటి ఉంటే ఆ ఒక్క దుకాణంలో 6, 7 దుకాణాలు నడుస్తూ ఉన్నవి. దీని గురించి ప్రభుత్వ దృష్టికి యేమైనా వచ్చిందా ?

శ్రీ వి. పురుషోత్తమ రెడ్డి :—ఏదైనా ఉంటే చెప్పండి, ఆలోచిస్తాము.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :—ఇప్పుడు ఉండేటటువంటి రేటు ప్రకారంగావారు గ్రామాలలో అమ్మేలిక్వర్ చాలా కాస్టిలీ లిక్వర్ కాబట్టి చాల మంది కంట్రాక్టర్లు నష్ట పడుతున్నట్లు తెలుస్తోంది. ఇదే పద్ధతిన అయితే వచ్చే సంవత్సరానికి వచ్చే ఆదాయం తక్కువ అయ్యే పరిస్థితి కనపడుతుంది. కాబట్టి మనము ఎక్సైజు రేటు తగ్గించే పునరాలోచన యేమైనా ఉందా?

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి ;—అది యేమీలేదు.

శ్రీ విజయశిఖామణి (తిరుపతి) ;—ప్రైమినిష్టరుగారి 12పాయింట్ ప్రోగ్రామ వచ్చిన తరువాత అంతకు ముందు యెన్ని అరక్ శాపులు స్టేటులో ఉన్నాయి ఇంతకు ముందు ఎంత ఆదాయంఉండేది. అవి వచ్చినతర్వాత ఎంత ఆదాయంఉంది?

శ్రీవి. పురుషోత్తమరెడ్డి :—ఇంతకుపూర్వం ఆదాయం 83కోట్ల 78లక్షల రూపాయలుఉంది.

శ్రీఎమ్.నాగిరెడ్డి :—ఈ అరక్‌షాప్స్ లైసెన్స్‌పాట పాడేప్పుడు 10,15 ఊళ్ల వాళ్ళు గ్రూపులుగా పాట పాడేయడంవల్ల పెద్దపెద్ద కాంట్రాక్టర్స్ రావడానికి వీలవు తోంది. అసలు విడి విడిగా పాటపాడితే ప్రభుత్వానికి ఆదాయంకూడా యెక్కువ వస్తుంది. ఏ ఊరికి ఆఊరు చిన్నవారు పాడుకోవడానికి వీలు అవుతుంది. ఆదాయం కూడా పెరుగుతుంది కాబట్టి దానికి ఆలోచన చేస్తున్నారా?

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి ;—స్థానిక పరిస్థితులనుబట్టి గ్రూపుచేయడం జరుగు తోంది. వారికి యిబ్బంది ఉన్నట్లయితే ఆలోచిస్తాము.

శ్రీ ఎం. నాగిరెడ్డి:—ఆదాయం యెక్కువ పెరిగేటప్పుడు గ్రూపుగా పాడటానికి, విడి విడిగా పాడడానికి సంబంధంయేమిటి? బాగలక్షల రూపాయలు డిపాజిట్ చేసే వాళ్లకు గ్రూపులుగా పాడడానికి అవకాశము ఉంది కాని మిగిలిన వాళ్లకు వీలులేదు. ప్రభుత్వానికి తగ్గుతుందని నా అభిప్రాయము

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి:—అది యేమీ లేదు. టౌను ప్రక్కనయేదైనా చిన్న గ్రామాలు ఉన్నట్లయితే అవన్నికంపడం జరిగింది.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి;—టౌను ప్రక్కన కాదు. మాచర్లలో 10,12 ఊర్లు కలిపి తాలుకాను 2,3 భాగాలు చేసి పాటపాడుతున్నారు. గుంటూరు కలుపుతున్నారంటే అది వేరేవిషయం.

శ్రీ డి. వెంకటేశం (కుప్పం) :- ఇప్పుడు దాదాపు 83కోట్ల రూపాయలు ఆదాయం వస్తుందని మంత్రిగారు చెప్పారు. కాని యింత ఆదాయం వస్తున్నప్పటికి ప్రభుత్వం ఆ అంగళ్ల కంట్రాక్టరు యిష్టంవచ్చిన పెట్టుకోమని చెబుతాము. ప్రభుత్వంతరపున వారికి అంగళ్ళు కట్టిపెట్టడం లేదు. వారు యిష్టంవచ్చిన చోట్లనే అమ్ముకొంటున్నారు. అటువంటి పరిస్థితిలో గ్రామానికి అవతలగాని ఒక యిల్లు గాని ఒక కొట్టు అయినా నిర్మించే ఆలోచన గవర్నమెంటుకు ఉందా ?

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి :- ప్రస్తుతము లేదు.

శ్రీ ఎన్. వెంకటయ్య (కొడంగల్) :— 12 అంశాల కార్యక్రమాన్ని ఇందిరా గాంధీగారు యిచ్చినారు. అది ఆధారం చేసుకొని త్రాగుడును నిషేదించడాన్ని క్రమబద్ధం చేసి యీ త్రాగేవాళ్ల లైసెన్సుగా యివ్వడానికి ఆలోచన చేస్తుందా ?

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి :— బహుశ వెంకటయ్యగారు త్రాగరు అనుకొంటాను. వీరి దగ్గర ప్రపోజలు ఉంటే పరిశీలిస్తాము.

కుమారి ఎం. కమలమ్మ (నక్రికల్) :— ఇప్పుడు దున్నేవానికే భూమి అన్నట్లుగా గీసేవానికే చెట్లు యిస్తారా ? అసలు పెద్ద పెద్ద కంట్రాక్టర్లకే పెట్టుకొనడానికి అవకాశం వచ్చి గీసే వారికి లేకుండా పోతోంది. గీసే వాడికే చెట్టును అప్పగిస్తారా.

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి :— అది యెన్నడూ లేదు. ఈ సంవత్సరం ముఖ్యమంత్రిగారు 30 గ్రామాలకు ఆ విధంగా సాంక్షన్ చేయడం జరిగింది. గీసే వాడికే చెట్టు కాదు. వచ్చే సంవత్సరం యింకా పెంచడానికి ప్రయత్నం చేస్తాము.

## Permission to Stock Liquor in Big Towns

133—

*6279 Q.—Sri A. Sriramulu:—Will the Minister for Excise be pleased to state

(a) whether the contractors of Arrack shops in big towns are permitted to stock liquor in their goodowns ; and

(b) if not, the procedure followed ?

Sri V. Purushotham Reddy ;— (a & b) Only a licensee of a group of arrack shops is permitted to pool arrack at one place. A licensee of a single arrack shop is, however, excepted to keep the stock of arrack in the licensed premises for sale of arrack.

Sri A. Sriramulu ;—Sir, I am quoting a concrete example. I would like to know whether the contractor of Rajahmundry is per mitted to stock liquor in his own godown.

Sri V. Purushotham Reddy ;—Yes.

శ్రీ డి. వెంకటేశం :—ఇప్పుడు యీ లిక్కరు షాపు తాలూకా హెడ్ క్వార్టర్స్‌లో గొడౌన్సు పెట్టి అక్కడ నుంచి షాపులు కాంట్రాక్టర్సుకు సప్లయి చేయడం జరిగింది. మీరు యిచ్చేటటువంటి 3% ఆల్కహాలు యిక్కడ ఉన్నటువంటి రెవెన్యూ డిపార్టుమెంటు అధికారులు మిసుయూజ్ చేస్తున్నారని రిపోర్టు వచ్చిందా ?

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి :-ఈ ప్రశ్నకు ఉప ప్రశ్నకు సంబంధం లేదు;

శ్రీ జె. వెంగళరావు:— 134,135 ప్రశ్నలు వాయిదా వేయమని అడిగారు. రేపటినుంచి వేరే అరేంజిమెంటు చేస్తాము.

శ్రీ నల్లప రెడ్డి శ్రీనివాసులు రెడ్డి:- మేము కాదనడము లేదు. అంగీక రిస్తున్నాము, ఈ last question చాలాముఖ్యమైనది. 10 ప్రశ్నల జవాబులు టేబుల్‌మీద పెట్టినారు. కాబట్టి Main question కు సమాధానం చేసినట్లుగా భావించి పోస్టుపోను చేస్తాము. సప్లమెంటరీను వెంకట్రామరెడ్డి గారు వచ్చిన తర్వాత అడుగుతాము.

శ్రీ జె. వెంగళరావు:- వెంకట్రామరెడ్డిగారు వచ్చినతర్వాత అవసరం లేదు. రేపే యిస్తాము.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి :- Main question answer చేసినట్లు భావిస్తాము. 10 పేజీలు పెట్టవలసిన అవసరం లేదు. చాలా ముఖ్యమైన ఎగ్రిమెంటు ఉన్నాయి. స్విట్జర్లండు, గవర్నమెంటు ఆఫ్ ఇండియా మీద జరిగిన కథ ఉంది.

శ్రీ జె. వెంగళరావు:— నాకు అభ్యంతరం లేదు. రేపో ఎల్లుండి నుంచో వస్తుంది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- Main question answer చేసినట్లు భావించాలి.

శ్రీ జె. వెంగళరావు:- అట్లాగే.

Mr. Speaker :—Questions 134 and 135 are postponed.

## SHORT NOTICE QUESTIONS AND ANSWERS

### UNSATISFACTORY ADMINISTRATION OF A.P. GOVERNMENT GUEST HOUSE, NEW DELHI

135—A

S.N.Q.No.7729-I. Sri A. Sreeramulu:—Will Hon'ble the Chief Minister be pleased to state:

(a) whether the Government are aware of the fact that the administration of the Andhra Pradesh Government Guest House in New Delhi is far from satisfactory;

(b) whether it is a fact that there are no Telugu speaking employees working in the Government House Department and that the food served there has nothing in common with the culture and culinary habits of Andhras;

(c) Whether it is also a fact that the charges for rooms are high in relation to the amenities provided there in and also the services offered in the Guest House;

(d) Whether it is also a fact that no-body will be found at the reception at 6-00 a.m. or before when guests from Hyderabad travelling by Hyderabad — New Delhi express reach New Delhi; and

(e) If so, the action proposed to be taken to improve the above defects?

The Chief Minister Sri J. Vengala Rao:—(a) No Sir.

(b) No. Only Telugu speaking people were appointed in the recent past for three posts of Telephone Operators and one post of Receptionist. The others were appointed long time back. There are three South Indian Cooks and South Indian food is served in the Andhra Pradesh Government Guest House, New Delhi;

(c) No, Sir.

(d) No. Telephone exchange of the Guest House works round the clock. Important guests are received at the airport or railway station. Intimation of other guests is given to Telephone Operator on duty and also displayed in the Board of the Guest House and accordingly guests are received and acoommcdated; and

(e) Does not arise.

శ్రీ ఎ. శ్రీరాములు :-ముఖ్యమంత్రిగారు జి. ఏ. డి. వ్రాసి పెట్టినది చదివేశారు.

శ్రీ జె. వెంగళరావు :-నేను స్వయంగా గెస్టు హౌసులో అన్నీ కనుక్కొని వచ్చాను.

శ్రీ ఎ. శ్రీరాములు :-నా అనుభవం ఉంది. నేను దక్షిణ ఎక్స్‌ప్రెసులో వెళ్ళి ఆరు గంటలకే గెస్టు హౌసుకు వెడితే రిసిప్షనిస్టు యెవరు లేరు. బోర్డు మాత్రం ఉంది. మీరు చెప్పినట్లుగా ఆ బోర్డుమీద నా పేరు ఉంది. ఒక గంట సేపు వైట్ చేస్తే గాని యెవరూ అందుబాటులోకి రాలేదు. మీరు సమాధానం చెపితే జి. ఏ. డి. వారు వ్రాసీ పెట్టారని అనుకోక తప్పదు. ముగ్గురు తెలుగు మాట్లాడే వారిని యిటీవల వేశాము అంటున్నారు. క్రిందటిసారి యిదే ప్రశ్న వచ్చినప్పుడు చాలా రోజుల క్రిందట అపాయింటు అయినవాళ్ళను యే విధంగా ట్రాన్స్‌ఫర్ చేయ గలమని, ఆ పాయింటు ముఖ్యమంత్రిగా రైజ్ చేశారు. అసలు యీ గెస్టు హౌసు అన్నీ కలిపి ఒక డిపార్టుమెంటుగా చేసి కేవలం ఢిల్లీ గెస్టు హౌసు ఒక్క యూనిట్‌గా కాకుండా హైదరాబాదు గెస్టు హౌసు కాని యింకొక గెస్టు హౌసు కాని అన్నీ ఒక డిపార్టుమెంటుగా యింటిగ్రేటు చేసి అక్కడ వాళ్లను ఇక్కడకు యిక్కడ వాళ్లను అక్కడకు ట్రాన్స్‌ఫర్ చేసే అవకాశం ఉందా? అలా చేస్తే తెలుగువారిని అక్కడకు పంపించడానికి వీలుంటుంది కదా, ఆ విషయం మీరు ఆలోచన చేస్తారా?

శ్రీ జె. వెంగళరావు :- ఇప్పుడు కూడా ట్రాన్స్‌ఫరు చేసే అధికారం ఉంది. అక్కడకు యెవ్వరు వెళ్లరు. ఎందుచేతనంటే యీ పే స్కేల్సుతో ఢిల్లీలో ఉండలేకపోతున్నారు. అక్కడ కాస్టు ఆఫ్ లివింగ్ యెక్కువగా ఉంది. ఇక్కడనుంచి యెవరినైనా ట్రాన్స్‌ఫరు చేసినా, అప్పాయింటు చేసినా వాళ్ళు రిజైను చేసి పోతారు తప్ప యీ రూ. 250 లు జీతంతో అక్కడకు పోయి ఉండాలంటే వాళ్ళకు చాలా కష్టంగా ఉంది అక్కడ వాతావరణం దృష్ట్యా చాలా చలిగా ఉండడంవల్ల అక్కడ ఉండలేక బాధపడుతున్నారు. ఇక్కడ యిటువంటి యిబ్బంది వచ్చింది అంతకన్నా మరేమీ లేదు. మీరు చెప్పినట్లుగా అంతా ఒకటే డిపార్టుమెంటు చేసినా యిబ్బంది వస్తుంది.

Sri A.Sriramulu;-While answering to (a), the Cheif Minister said 'no' I shall quote an experience of mine. All the rooms were full when I called for the Register of the Guest House. It was the practice everywhere. Similarly in other guest houses, those who take food in the guest house, they dont pay the amont and and they don't pay the rent also. I have been there for 10 days. Is the Cheif Minister ready to appoint a small Committee to enquire into the working of this guest house ?

శ్రీ జె. వెంగళరావు :- ఈ మధ్యన ఎస్టిమేటు కమిటీ ఎగ్జామిను చేయడానికి బహుశా వెళ్ళిందో, వెడుతుందో కాని యిదివరకు యిబ్బంది ఉన్నమాట నిజమే. ఇంతకుముందు శ్రీనివాసులుగారి ప్రశ్నకు జవాబు చెబుతూ చెప్పాను. శ్రీరాములుగారు చెప్పినట్లుగా యెవరి యిష్టం వచ్చినట్లు రావడం, పోవడం, డబ్బులు యివ్వకుండా పోవడం చాలా ఎరియర్సు ఉన్నమాట నిజమే. ఇప్పుడు ఔటుసైడర్సుకు యెవరికి యివ్వడానికి వీలులేదని, ఎమ్. ఎల్. ఎసు కాని ఎమ్. ఎల్. సిసు కాని మినిష్టర్సు ఆఫీసుకు తప్ప ఎమ్. ఎల్. ఏసు యెవరైనా నా గెస్టు అని రికమండ్ చేసినా యివ్వవద్దని స్ట్రిక్టుగా ఆర్డర్సు యివ్వడము జరిగింది. ఇప్పుడు యిబ్బంది ఉండదు. కొంత యిబ్బంది జరిగిందని మీరు చెప్పిన దానికి నేను కాదనడం లేదు ఎవరో అనునోను పీపులును ఎక్కడనుంచో అక్కడకు తీసుకురావడం మీరు చెప్పినట్లు డబ్బు యివ్వకుండా ఉండడము అవి జరగకుండా యేర్పాట్లు చేస్తున్నాను.

శ్రీ ఎ. శ్రీరాములు :— కనీసము ఒక ఆఫీసరు కమిటీ అయినా వేసి ఆ వర్కింగును స్ట్రిమ్‌లైను చేయడము మంచిది. బిల్సుకాని డే టు డే ఎక్స్‌పెండిచరు కాని సరిగా నడవడం లేదు ఫ్రాడ్ జరుగుతోంది. కనీసం కమిటీ అంటే ఇద్దరి జి. ఏ. డి ఆఫీసర్సును వేసి అక్కడ వర్కింగు స్ట్రిమ్‌లైన్ చేయడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ జె. వెంగళరావు :- చేస్తాను.

Reconstruction of Lock and Bridge of Ryves Canal at Komatigunta

135 B—

S.No. 7721 W— Sri A. Bhaskara Rao, ( Kankipadu ) ;—Will the Minister for Medium Irrigation be pleased to state;

(a) the steps taken for the reconstruction of lock and bridge of Ryves canal at Komatigunta in Krishna District which have collapsed;

(b) the probable expenditure for the same ; and

(c) when the reconstruction work will be taken up and the time by which it will de completed?

Minister for Medium Irigation (Sri V. Krishnamurthy Naidu) (a) Designs for reconstruction of a structure as per modern design are ready to replace the old collapsed structure;

(b) Rs. 10.00 lakhs for stucture for regulating water and a seperate bridge for traffic 350 feet upstream of the present bridge is estimated to cost about Rs. 23.63 lakhs.

(c) Preliminary work such as formation of coffer dam, procurement of materials has already been taken up and it is programmed to be completed by end of May, 1976.

ఇందులో బి కు ఆన్సర్ చేసినప్పుడు 10 లక్షలు రూ. లు అవేది రెగ్యులేటర్ కమ్ బ్రిడ్జి యిరిగేషన్ డిపార్టుమెంటుంది. దానికంటే ముందుగానే 23 లక్షల 63 వేల రూపాయలకు అప్ స్ట్రీమ్‌లో రోడ్స్ అండ్ బిల్డింగ్స్ వారు ఒక సెపరేట్ బ్రిడ్జికు ఎస్టిమేట్ చేశారు. ఇది తయారు చేస్తున్నారు. ఇప్పుడు 10 లక్షల రూపాయలతో మాత్రమే మేము వెంటనే చేస్తున్నామని చెబుతున్నాము. (సి.) ఆన్సరు 10 లక్షల రూపాయలు.

శ్రీ ఎ. భాస్కరరావు :—ఈ వస్ కెనాల్ కొన్ని లక్షల ఎకరాలకు వాటర్ సప్లయి చేయవలసి వుంది. ఆ సందర్భంలో యిప్పటి వాటర్ సరిగా డ్రా చేయక రైతులు చాల బాధపడుతున్నారు. ఎగువన ఆ లాకు సరిగా కట్టక పోతే ఆ వాటర్ యెగువ పొలాలకు అందదు. అందువల్ల మే నెలాఖరుకు యీ లాకు పూర్తి అవుతుందా? లేదా? ఒకటి రోడ్స్ అండ్ బిల్డింగ్స్ వారు రెండవది పి. డబ్ల్యు.డి వారు టేకప్ చేస్తే యీ బ్రిడ్జి యీ రెండింటి కోఆర్డినేషన్‌తో అవుతుంది. ఎందుచేతనంటే యీ బ్రిడ్జి విజయవాడనుంచి గుడివాడకు వెళ్ళే రహదారిలో ఉంది. కొన్ని వాహనాలు అక్కడనుంచి పోవలసిన అవసరం ఉంటుంది. అందుచేత ఆ బ్రిడ్జి మే నెల జూన్ నెల నాటికైనా పూర్తి అవుతుందా? ఆ కోఆర్డినేషన్ యేమిటి?

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు:—ఇప్పుడు దీని లైఫ్ అయిపోయింది. కొలాప్స్ అయింది. కృష్ణా బారేజ్‌తోనే యీ క్రాస్ సంబంధించినవి అన్నీ కట్టాలి. కృష్ణాబేరేజ్ కట్టినతరువాత క్రాస్ మాన్రీ టేకప్ చేయడము లేదు. అందుచేత వాటి లాకు లైఫ్ అయిపోయింది. కొలాప్స్ అవగానే ప్రికాషన్స్ తీసుకోవడము జరిగింది. We must have taken up all the cross masonary works in Krishna delta one by one. ఈ బ్రిడ్జి యొక్క ఎస్టిమేషన్ 10 లక్షల రూపాయలయితే యిది ట్రాఫిక్‌కు 11 ఫిట్ విడ్ బ్రిడ్జి తప్ప అంతకంటే యెక్కువ కట్టడానికి అవకాశంలేదు. అందువల్ల రోడ్స్ అండ్ బిల్డింగ్స్ వాళ్ళుమామూలుగా ఆ రోడ్డులు బ్రిడ్జి కట్టుకుంటున్నారు. 350 ఫిట్ యీ రెగ్యులేటర్ కంటె అప్ స్ట్రీమ్ పెట్టారు. దీనికి 23.60 లక్షల రూ.లు అని చెప్పినారు, కాని 12 లక్షలది 23 లక్షలది యెట్లా చేయాలనేది నేను మొన్ననే యిన్స్‌పెక్షు చేశాను చేసిన తర్వాత యీ సందర్భంలో రోడ్స్ అండ్

బిల్డింగ్స్ చీఫ్ ఇంజనీరును, మా చీఫ్ ఇంజనీరును డిస్కస్ చేశాను. డిస్కస్‌చేసి ఒక డెసిషన్‌కు అరైవ్ అయి కొంత వారుడబ్బు పెట్టడం, కొంతడబ్బు వీరు పెట్టడం అనేది డిసైడ్ చేయడానికి కొంత టైము పడుతుంది. అందువల్ల రోడ్స్ అండ్ బిల్డింగ్స్ వారు మీ రెగ్యులేటర్ కాబట్టి మీరే పూర్తిగా తీసుకోండి మేము మానివేస్తామంటున్నారు. లేకపోతే మీ షేరుమీరు యివ్వండి మాషేరు మేము యిస్తామని వారు చెప్పినమీదట ముఖ్యమంత్రిగారితో ఒక సారి డిస్కస్ చేసి నిర్ణయం తీసుకొని యేమైనప్పటికి యీ 10 లక్షల రూపాయల బ్రిడ్జి తప్పకుండా చేయాలని, వాటర్ డిఫికల్టి లేకుండా జేస్తామని మనవిచేస్తున్నాను.

S. N. Q. No. 135-C

Sri G. Rajamaram:—The Member has agreed for the postponement of the question. So this may be postponed to 16-2-1976.

Mr. Speaker :—Question No. 135-c is postpon8d.

## MESSAGE FROM THE GOVENOR

Mr. Speaker:—I have received the following communication from H.E. the Governor of Andhra Pradesh:—

"Dear Shri Speaker,

I write to acknowledge with thanks receipt of your D.O. letter No 59/Legn/76-3 dated 4-2-1976 with which you were good enough to send me a copy of the resolution adopted by the Andhra Pradesh Legislative Assembly thanking me for my address to the joint Session of both the Houses of Legislative on the 28th January 1976.

I am extremely grateful to the House for the resolution.

Yours Sincerely,

Sd/ - Mohanlal Sukhadia."

## MATTER UNDFR RULE 341

re : Non-payment of Salaries to Hindi Pandits.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :— అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో గ్రేడ్ 1, 2 హిందీ పండితులు 1000 మందికి 16 నెలలుగా జీతాలు యివ్వడం లేదని ప్రతికలలో వచ్చినది. ఎందుకు ఇవ్వడం లేదు ? ఏ హెడ్ ఆఫ్ అకౌంట్ క్రింద ఇవ్వాలి ? ఎప్పటిలోగా ఇస్తారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ యమ్. వి. కృష్ణారావు :— 4 వ ప్లానులో గ్రేడ్ 1 హిందీ పండితులు 1433 మంది, గ్రేడ్ 2 పండితులు 2072 పోస్టులు సెంట్ పెర్సెంటు గ్రాంటు క్రింద గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారు శాంక్షన్ చేయడం జరిగింది. వాటిని జిల్లా పరిషత్తులకు, సమితులకు, మునిసిపాలిటీలకు అలాట్ చేశాము. అయితే గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారు వాటిని మనకు అలాట్ చేసేటపుడు 4 వ ప్లాను తరువాత మొత్తము జీతాలు రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని చెప్పడం జరిగింది. 1973–74

అయ్యేసరికి 4 వ ప్లాను పూర్తి కావడముతో ఆ బాధ్యత మనమీద పడింది. రాష్ట్ర నాన్ ప్లాన్ ఎక్స్పెండిచర్‌లో దీనికి కావలసిన అలాట్‌మెంట్ లేకపోవుటవల్ల జిల్లా పరిషత్తుల, సమితుల, మునిసిపాలిటీల జనరల్ ఫండ్స్‌నుంచి ఈ జీతాలను భరించాలని ప్రభుత్వము కోరడం జరిగింది వారు జీతాలు యిచ్చారు. 4 నెలల తరువాత ఆగస్టు 1974 లో 4 జిల్లా పరిషత్తులు, 13 సమితులు, 4 మునిసిపాలిటీలు మేము ఈ జీతాలను భరించలేము. ఈ డబ్బును ప్రభుత్వమే యివ్వాలని కోరడం జరిగింది. దానికి కావలసిన వనరులు సేకరించేదానికి పరిశీలన చేయడం జరిగింది. ఫైనాన్స్ డిపార్టుమెంటుతో డిస్కస్ చేసి చివరకు ఆ డబ్బునంతా రిలీజ్ చేస్తున్నాము.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :— 5 వ ప్లాను నుంచి రాష్ట్రప్రభుత్వ నిధుల నుంచి జీతాలు యిస్తామంటేనే కేంద్ర ప్రభుత్వము ఈ పోస్టును మంజూరు చేసినది 4 వ ప్లాను అంతా కేంద్రప్రభుత్వమే భరించినది. లోకల్ బాడీస్ పైన ఈ భారమును పెడుతున్నారు. 5 వ ప్లాను ఆరంభమునుంచి రాష్ట్రప్రభుత్వమే జీతాలను భరించాలి కదా. ఇందులో గ్రేడ్ 1 ఎంతమంది, గ్రేడ్ 2 హిందీ పండితులు ఎంతమంది ?

శ్రీ యమ్. వి. కృష్ణారావు :— 4 వ ప్రణాళిక తరువాత రాష్ట్ర ప్రభుత్వం భరించాలనేది వుంది. దానికి కావలసిన ప్రొవిజన్ మా దగ్గర లేకపోవడమువల్ల లోకల్ బాడీస్‌కి ఇన్‌స్ట్రక్షన్స్ యిస్తే వారు అసలు జరిపి తరువాత వారికి వున్న ఆర్థిక పరిస్థితులలో ఇవ్వలేమని వ్రాయడం జరిగింది, దానిని ప్రభుత్వం పరిశీలన చేసి డబ్బును రిలీజ్ చేస్తున్నాము. ఎంతమంది టీచర్స్ అంకెలు లేవు కాని, 4 జిల్లా పరిషత్తులు, 13 సమితులు, 4 మునిసిపాలిటీలు ఈ జీతాలను భరించలేమని వ్రాశారు. ఈ డబ్బును త్వరలోనే రిలీజ్ చేస్తున్నాము.

## CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

re: (i) Shifting of Tanning Industry from Mushirabad to the outskirts of Municipal Limits.

శ్రీ వై. సత్యనారాయణ (కామారెడ్డి) :— అధ్యక్షా, హైదరాబాదు సిటీ ముషీరాబాదులో మసీదు వెనుక తోళ్ల కర్మాగారములు వున్నవి. రోడ్‌కి అడ్డముగా వేసుకొని అమ్ముతున్నారు. స్లాటరింగ్ హౌసెస్‌ని మునిసిపల్ లిమిట్స్ అవతల పెట్టాలనే నిర్ణయాన్ని ప్రభుత్వము ఈ మధ్య తీసుకొన్నట్లు తెలుస్తున్నది. అటువంటి నిర్ణయమును ఏమైనా తీసుకొన్నారా ? రోడ్‌పైనే వేసి అమ్ముటవల్ల వచ్చేపోయే వారికి అక్కడినుంచి వచ్చే వాసనవల్ల రోగాలు వస్తున్నవి. అందువల్ల మునిసిపల్ లిమిట్స్ అవతల పెట్టడానికి ప్రయత్నము చేస్తారా ?

శ్రీ చల్లా సుబ్బారాయుడు :— ఈ యూనిట్స్ షిఫ్టు చేయడానికి ప్రభుత్వం ఆర్డర్స్ యిచ్చినది. కార్పొరేషను చాలసార్లు ప్రాసిక్యూషన్ చేయడం జరిగింది. 40 సం.ల నుంచి ఈ యూనిట్స్ అక్కడ వుండుటవల్ల ఇంకొక చోట ఏర్పాటు చేసుకొనడానికి కొంత వ్యవధి యిచ్చాము తప్పకుండా ఆ యూనిట్లను షిఫ్టు చేస్తారు.

శ్రీ వై. సత్యనారాయణ :— ఈ తోళ్లను ఎద్దుల బండిపైన తీసుకువెడుతూ వుంటే ఆ రోడ్ పైన రక్తము పడుతున్నది. ఈ విధంగా తీసుకొని వెళ్లకుండా ఏమైనా కట్టుదిట్టాలు చేస్తారా ?

శ్రీ చల్లా సుబ్బారాయుడు :—6 యూనిట్స్ వుంటే 2 క్లోజ్ చేశారు. ఒకదానికి రెన్యువల్ యివ్వడం జరిగింది. 3 యూనిట్లకు రెన్యువల్ యివ్వలేదు. వీటిని పూర్తిగా షిఫ్టు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము,

(ii) Release of the stocks of Mollasses into the Drainage canals.

శ్రీ వంకా సత్యనారాయణ :— అధ్యక్షా, ఖండసారి ఫ్యాక్టరీలన్నింటికి మొలాసిస్ టన్ను 90 రూ. లు అని ప్రభుత్వం కంట్రోల్ పెట్టడం జరిగింది. ఫ్యాక్టరీలు ప్రారంభించి 2 మాసాలైనది. ఆ ఫ్యాక్టరీలలో వున్న టాంక్స్ నిండటవల్ల చాల చోట్ల మురుగు కాలువల్లోకి విడిచిపెడుతున్నారు, మనకి రావలసిన ఆదాయము రావడము లేదు. ప్రజారోగ్యం దెబ్బతింటున్నది. 90 రూ.లుగా నిర్ణయించినా విడుదల కోసము నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వకపోతే మొలాసిస్ ఎక్యూమ్లేట్ అయ్యే పరిస్థితి వస్తున్నది. ఈ విషయములో ఖండసారి ఫ్యాక్టరీల యజమానులు మంత్రిగారి దగ్గరకు వచ్చి వుంటారనుకొంటాను. ప్రక్కన వున్న ఒరిస్సా రాష్ట్రములో టన్ను 500 రూ లుగా నిర్ణయించారు. వారు వచ్చి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ తీసుకొని అక్కడకు తీసుకువెడుతున్నారు. త్వరగా డిస్పోజ్ చేసుకొనడానికి పర్మిషన్ యివ్వాలి. కంట్రోల్ పెట్టడం మంచిదే. ఇల్లిసిట్ సారా తయారు చేయకుండా వుండడానికి వీలయినది. డబ్బు రావడమువల్ల ఫ్యాక్టరీలు రైతులకు ఎక్కువ రేటు ఇవ్వడానికి అవకాశము వస్తుంది. వేస్టు అవడం, మురుగు కాలవలోకి విడుచుటవల్ల ప్రజారోగ్యము దెబ్బతింటున్నది. దీనిని రిలీజ్ చేయడానికి ఏమి చర్యలు తీసుకొంటున్నారో చెప్పాలని కోరుతున్నాను.

*The Minister for Excise (Sri V. Purushotham Reddy) :—Sir, The Government of India issued a notification on 1.11.1975 bringing the provision of the Molasses Control Order relating to Khandasari molasses into force in Andhra Pradesh on and from 1.11.1975.

The notification was issued for republication in Andhra Pradesh Gazette for information of the general public in G.O.Ms. No. 1538, Revenue, dated 13.11.1975. The Molasses Controller was requested to take accounts of the stock and allot them for distilliation etc. purposes.

The Government have already appointed a Standing Committee on 4.2.1976 to examine and improve the storage capacity in each sugar factory including Khandasari units. The Khandasari sugar factories have to maintain adequate storage and follow the Storage Fund Rules,

The Government are determined to see that this precious raw material is neither wasted nor misused.

శ్రీ వంకా సత్యనారాయణ :— పెద్ద ఫ్యాక్టరీలకు స్టోరేజి కెపాసిటీ వుంటుంది. వారు మెయిన్‌టెయిన్ చేసుకొంటున్నారు. ఈ రా మెటీరియల్‌ని వినియోగించుకొని స్పిరిట్‌ని తయారుచేస్తున్నారు. ఖండసారి ఫ్యాక్టరీలకు స్టోరేజి కెపాసిటీ లేనపుడు, రిలీజింగ్ ఆర్డర్స్ యివ్వనపుడు విలువైన రా మెటీరియల్ వేస్టు అవుతున్నదని ప్రభుత్వ దృష్టికి వచ్చినదా? వస్తే ఏమి చర్యలు తీసుకొంటున్నారు? మురుగు కాలువల్లోకి వదులుతున్నారు.

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి :— కేంద్ర ప్రభుత్వము 1.11.75 నుంచి అమలు పరచాలని ఆర్డరు ఇచ్చింది. 50 శాతము ఇండస్ట్రీస్‌కి అలాట్ చేయాలని కమీషనర్‌కి ఆర్డర్స్ ఇచ్చాము. మూడు ఖండసారి ఫ్యాక్టరీల నుంచి అర్జీలు వచ్చినవి డిస్టిలరీస్ పెట్టుకోడానికి. పరిశీలనలో వుంది. ఏమి చేయాలనేదానికి ఒక కమిటీని వేశాము. కమిటీ రిపోర్టు వచ్చిన తరువాత చర్య తీసుకొంటాము. డ్రెయిన్స్‌లోకి వదలడము లేదు. వదలితే కఠినమైన చర్యలు తీసుకొంటాము.

## PAPERS LAID ON THE TABLE

9-0 a. m. TENTH ANNUAL REPORT OF THE A. P. VIGILANCE COMMISSION FOR THE PERIOD FROM 1-4-1974 TO 31-3-1975.

The Chief Minister (Sri J. Vengal Rao):—I beg to lay on the Table a copy of the Tenth Annual Report of the Andhra Pradesh Vigilance Commission for the period from 1-4-1974 to 31-3-1975.

Mr. Speaker:—Papers laid on the Table.

### AMENDMENT TO THE ANDHRA PRADESH LEGISLATURE MEMBERS TRAVELLING ALLOWANCE RULES, 1961

The Minister for Revenue (Sri P. Narsa Reddy):—I beg to lay on the Table a copy of the amendment to the Andhra Pradesh Legislature Members Travelling Allowance Rules, 1961, issued in G. O. Ms. No. 710, General Administration (Elec. A), dated 27-10-1975 and published at page 1118 of Part I of the Andhra Pradesh Gazette Issue No. 44, dated 13-11-1975 as required under Sub-section (3) of the section 13 of the Andhra Pradesh Payment of Salaries and Removal of Disqualifications Act, 1953.

### NOTIFICATION OF THE ELECTION COMMISSION OF INDIA MAKING CORRECTIONS IN TABLE B OF THE DELIMITATION COMMISSION'S ORDER IN RESPECT OF DELIMITATION OF PARLIAMENTARY AND ASSEMBLY CONSTITUENCIES IN THE STATE OF ANDHRA PRADESH

Sri P. Narsa Reddy:—I beg to lay on the Table a copy of the Notification No. 282/1/AP/75, dated 30-12-1975 of the Election Commission of India making corrections under section 11 of the Delimitation Act, 1972 in Table B of the Delimitation Commission's Order No.

32 of 1st January, 1:65 in respect of Delimitation of Parliamentary and Assembly Constituencies in the State of Andhra Pradesh, as required under sub-section (2) of section 11 of the said Act.

NOTIFICATION AMENDING THE ANDHRA PRADESH LAND REVENUE REMISSION AND SUSPENSION RULES, 1968

Sri P. Narsa Reddy:—I beg to lay on the Table a copy of the notification amending the Andhra Pradesh Land Revenue Remission and Suspension Rules, 1968 issued with Go- Ms. No. 1582. Revenue, dated -7th November. 1975 and published at page 1255 of Rules Supplement to Part II of the Andhra Pradesh Gazette No. 166, dated 18th December, 1975 as required under sub-section (2) of section 16 of the Andhra Pradesh Land Revenue (Enhancement Act) 1967.

AMENDMENTS TO THE ANDHRA INAMS (ABOLITION AND CONVERSION INTO RYOTWARI) RULES, 1957

Sri P. Narsa Reddy:—I beg to lay on the Table a copy of the amendments to the Andhra Inams (Abolition and Conversion into Ryotwari) Rules, 1957 made under the Andhra Pradesh (Andhra Area) Inams (Abolition and Conversion into Ryotwari) Act, 1956 issued with G. O. Ms. No. 1624 Revenue (F) Department dated the 5th December 1975 and published at page 445 of the Rules Supplement to Part II of the Andhra Pradesh Gazette, Extraordinary, dated the 6th December, 1975 as required under sub-section (1) of section 17 of the Andhra Pradesh (Andhra Area) Inams (Abolitionand Conversion into Ryotwari) Act, 1756.

Mr. Speaker:— Papers laid.

AMENDMENT TO RULE 12 OF THE ANDHRA PRADESH EXCISE (LEASE OF RIGHT TO SELL LIQUOR IN RETAIL) RULES, 1969

The Minister for Excise (Sri V. Purushotham Reddy):—I beg to lay on the Table a copy of the amendment to rule 12 of the Andhra Pradesh Excise (Lease of Right to sell liquor in retail) Rules, 1969, issued in Government Memo No. 3248/TI/74-17, dated 31-7-1975 and published at page 1 of the Rules Supplement to Part II Extraordinary of the Andhra Pradesh Gazette (Issue No. 41) dated the 14th August, 1975 as required under-sub-section (4) of section 72 of the Andhra Pradesh Excise Act. 1968.

AMENDMENTS TO THE ANDHRA PRADESH EXCISE (REGULATION OF DRAWAL AND SALE OF NEERA) RULES, 1969

Sri V. Purushotham Reddy:—I beg to lay on the Table a copy of the amendments to the Andhra Pradesh Excise (Regulation of drawal and sale of Neera) Rules, 1969 issued in Government Memo. No. 3205/TI/74-9, dated 4-9-1975 and published at pages 1-2 of the Rules Supplement to Part II, Extraordinary issue of the Andhra Pradesh

Gazette No. 47 dated 18-9-1975, as required under sub-section (4) of the section 72 of the Andhra Pradesh Excise Act, 1968.

AMENDMENTS TO THE RULES MEDE UNDER ANDHRA PRADESH EXCISE ACT, 1968

Sri V. Purushotham Reddy:—I beg to lay on the Table a copy of the amendment to the Rules made under the Andhra Pradesh Exc'se Act, 1968 issued with Government Memo. No. 3266/TI/74-9 Revenue, dated the 29th September 1975 and published at pages 1142-1143 of the Rules Supplement to Part II of the Andhra Pradesh Gazette dated the 23rd October, 1975 as required under sub-section (5) of section 72 of the Andhra Pradesh Excise Act, 1968.

AMENDMENT TO THE RULES MADE UNDER THE ANDHRA PRADESH EXCISE ACT, 1968

Sri V. Purushotham Reddy:—I beg to lay on the Table a copy of the amendments to the Rules made under Andhra Pradesh Excise Act, 1968 issued with Government Memo. No. 3349/T2/75-6, Revenue dated the 1st October 1975 and published at pages 1-3 of the Rules Supplement to Part II Extraordinary, of the Andhra Pradesh Gazette dated the 1st October, 1975 as required under sub-section (4) of section 72 of the Andhra Pradesh Excise Act, 1968.

Mr. Speaker:—Papers laid on the Table.

PAPER PLACED ON THE TABLE

Report on the Decisions of the Business Advisory Committee meeting held on 9-2-1976.

Sri J. Vengala Rao:—I beg to place on the Table a copy of the Report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 9th February 1976.

Mr. Speaker:—Paper placed on the Table.

REPORT OF THE DECISIONS OF THE BUSINESS ADVISORY COMMITTEE TAKEN AT ITS MEETING HELD ON 9TH FEBRUARY, 1976.

The following decisions were taken by the Business Advisory Committee at its meeting held on 9th February, 1976 in regard to the Business to be transacted in the Assembly:—

11-2-1976 (Wednesday)

1) The Andhra Pradesh Homesteads (Conferment of Ownership) Bill, 1975 (As passed by Council)
2) The Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1976.
3) The Andhra Pradesh Entertainments Tax (Amendment) Bill, 1976.
4) The Andhra Pradesh Co-operation Societies Laws (Amendment) Bill, 1976.

| | | |
|---|---|---|
| 12-2-1976 (Thursday) | 1) | The Andhra Pradesh Agricultural Universities (Amendment) Bill, 1976. |
| | 2) | The Andhra Pradesh Municipalities (Amendment) Bill, 1976. |
| | 3) | The Andhra Pradesh Municipalities (Second Amendment) Bill, 1976. |
| 13-2-1976 (Friday) | | Private Members Business |
| 14-2-1976 (Saturday) | | Holiday |
| 15-2-1976 (Sunday) | | Holiday |

Sri C.V.K. Rao:—I would request you, Sir, to ask the hon. Chief Minisrer to explain to us about his conversation with the Planning Commission because yesterday the hon. Finance Minister has given some information. From his own personal knowledge, the hon. Chief Minister can explain to us about the position.

Mr. Speaker:—Not necessary.

Sri C.V.K.Rao:—Now, the hon. Chief Minister has come. If he has any thing to say, it is all right.

Mr. Speaker;—Nothing more to add.

Sri C.V.K. Rao:—Let the hon. Chief Minister say, Sir.

Mr. Speaker:—I am not permitting.

Sri C.V.K. Rao:—Is it such an objectionable thing, Sir? If the Chair treats us like this how can we proceed?

Mr. Speaker:—You must have my permission. I have not permitted you to ask.

## ANNOUNEMENT

re:—Time fixed for the Receipt of Ammedments to Certain Bills

Mr. Speaker:—I am to announce to the House that amendments to the following Bills will be received upto 4 p.m. today:

1. The Andhra Pradesh Homesteads (Conferment of Ownership) Bill, 1975 (as passed by Council)
2. The Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1976.
3. The Andhra Pradesh Entertainment Tax (Amendment) Bill, 1976.

4. The Andhra Pradesh Cooperative Societies Laws (Amendment) Bill, 1976.

Sri C.K.V. Rao:—Please make it till 5 p.m. Sir.

Mr. Speaker:—All right - 5 p.m.

## GOVERNMENT BILLS

### THE ANDHRA PRADESH SUGARCANE (REGULATION OF SUPPLY AND PURCHASE) (AMENDMENT) BILL, 1976-(INTRODUCTION)

The Minister for Agriculture (Sri J.Chokka Rao :—I beg to move for leave to introduce the Andhra Pradesh Sugarcane (Regulation of Supply and Purchase) (Amenpment) Bill, 1976.

Mr. Speaker :—Motion moved.

The questios is :

"That leave be granted to introduce the Andhra Pradesh Sugarcane (Regulation of Supply and Purchase) (Amendment) Bill, 1976."

The motion was adopted and the Bill was introduced.

### THE ANDHRA PRADRSH CINEMAS (REGULATION) (AMENDMENT) BILL, 1976-(CONSIDERATION)

The Minister for Finance (Sri P. Ranga Reddy):—I beg to move that the Andhra Pradesh Cinemas (Regulation) (Amencment) Bill 1926 be taken into consideration.

Mr. Speaker :—Motion moved.

Sri C. V. K. Rao :—I beg to move :

"That the Andhra Pradesh Cinemas (Regulation) (Amendment) Bill, 1976 be circulated to elicit public opinion".

Mr. Speaker :—Amendment moved.

శ్రీ పి.రంగారెడ్డి :—అధ్యక్షా. ఇది చాల చిన్న సవరణ బిల్లు. సెక్షన్ 9 కింద లైసెన్సు నిబంధనలను ఉల్లంఘిస్తే సినిమా థియేటర్ ఓనర్ పైన జరిమానా విధించే ప్రొవిజన్ వుంది. కాని జరిమానా వేసేదానికి ఛార్జి పెట్టి, కోర్టుకు వెళ్లి, అక్కడ నిర్ణయమైన తరువాత జరిమానా విధించే ప్రొవిజన్ వుంది. అఫెన్సు యొక్క గ్రేవిటీనిబట్టి లైసెన్సింగ్ అథారిటీ తను యిచ్చిన లైసెన్సును కొంత కాలము నిలుపుదల చేయవచ్చు. రద్దు చేయవచ్చునని సెక్షన్ 10 లో వుంది.

9-50 a.m. ఈ విధంగా ఉన్నందువల్ల చిన్నచిన్న యీ ఉల్లంఘనలు జరిగినపుడు వారం రోజుల నుంచి మాసము రోజులు మరొకప్పుడు 6 మాసాలు వరకు కూడా అసలు యీ లైసెన్సులు నిలుపుదల చేయడము రద్దుచేయడము జరుగుతూ ఉండేది. అందువల్ల

యీ రద్దు చేయడము మూలంగా ప్రభుత్వానికి రావలసిన entertainment tax రాకుండా పోతోంది. ప్రజలకు సంబంధించినంతవరకు సినిమాలు చూసే అవకాశం లేకుండా పోతోంది. ఈ సవరణ మూలంగా Licencing Authority penality వేసే వరకు అధికారం యివ్వడం జరుగుతోంది. 1000 రూపాయల వరకు Conditions యొక్క Violation చేసి పన్నులు రాకుండా చేయడం సందర్భాలు ఉన్నట్లు ప్రభుత్వ దృష్టికి రావడము జరిగింది. అసలు వారు entertainment tax సీలు లేకుండా చేయడం forged tickets చేయడము, మనుషులను టిక్కట్టు లేకుండా పంపించడం, పంపించిన వారికి టిక్కట్టు చించకుండా పూర్తి టిక్కట్టును తిరిగి బుకింగులో యిచ్చి వాటిని మరల తిరిగి అమ్మడం వంటి చర్యలవల్ల entertainment tax కు నష్టం వస్తోంది Entertainment tax వసూలు చేసే అధికారులకు చాలా అసౌకర్య పరిస్థితులు యీ సినీమా థియేటర్ల యజమానులు కల్పిస్తున్నారు. అందువల్ల Licencing Authority కే penality వేసే అధికారం కూడా యీ సవరణ తీసుకు రావడంవల్ల జరిగింది. కనుక యీ సవరణను ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ:— అధ్యక్షా, యీ రెండు సవరణలు అంచే sections 9, 10 కు వచ్చిన సవరణలు చాలా ముఖ్యమైన సవరణలు. సవరణల యొక్క ఉద్దేశ్యము సరైనదే. కాని దీనిని అమలు జరపడములో కొన్ని చిక్కులు ఉన్నమాట వాస్తవమే. మంత్రిగారు చెప్పినట్లు Counter ల వద్ద tickets అమ్మడం విషయంలో చాలా ఫ్రాడ్ జరుగుతున్న మాట కూడా వాస్తవమే. ఈ ఫ్రాడ్ జరగడానికి మూల కారణం తాలూకా, జిల్లా, పట్టణాలలో అధికారులు అక్కడే ఉంటారు. వారి కుటుంబాన్ని వారి వీధిలో ఉన్న కుటుంబాలను సినిమాలకు ఊరికే పంపడం అనే సాకుతో యీ Entertainment tax Collect చేసే అధికారులను సినిమా యజమానులు మోసం చేయడం జరుగుతోంది. ఇక పోలీసుల కుటుంబాల విషయంలో చెప్పనే అక్కరలేదు. ఈవిధంగా యీ ప్రజాధనాన్ని రాకుండా చట్టాన్ని ఉల్లంఘించే దొంగలను ఊరికే వదలకుండా అదుపులో ఉంచాలి. ఇక్కడ విషయం ఏమిటంటే యీ entertainment అధికారులకు, సినిమా యజమానులకు కొన్ని లోపాయి కారీ ఒప్పందాలు ఉంటాయి. ఏవో టిక్కట్లు కొన్ని అమ్మినట్లు యజమానులు చూపిస్తారు. మనకు యీవిధంగా రావలసిన డబ్బు 1000, 10,000 వరకు కూడా ఒక్కొక్క థియేటరు యజమాని నుండి మనకు నష్టం వస్తోంది. అందువల్ల యీ fraud ను అరికట్టాలంటే చాలా నేర్పుగా, తెలివిగా ఒక పథకాన్ని ఆలోచించాలి. ఒక షోకు యింత 100, 200, 300 లు యిట్లా A, B, C గ్రూపుల క్రింద ఎన్ని షోలు ఆడితే ఎంత డబ్బు కట్టాలో లెక్కవేసి చేప్పేస్తే కొంత fraud తగ్గుతుంది. ఏదోఒక stage లో

ఈ లంచగొండి తనాన్ని అరి కట్టాలంటే, మనం వేసే పన్నులను రాబట్టాలంటే షోకు యింత అని చెబితే మనకు ఎంతమంచి వారు ఊరికే పంపుతున్నా అభ్యంతరంలేదు. ఈ విధానం వల్ల Distributor కూడ బాగుపడతాడు. అతనికి కూడా డబ్బు వస్తుంది. మనకు Enterainment Tax వస్తుంది అందువల్ల యీ అపరాధాలు పోవడానికి permanent solution ఆలోచించాలి. ఈ fraudను పూర్తిగా అరికట్టాలనే ఉద్దేశ్యం మంత్రిగారికి ఉండడం మంచిపనే కాని యిందులో నేను అభ్యంతరం పెట్ట వలసింది లేదు కాని, యీ యజమానులకు—అధికారులకు ఉండే లాలోచీ వ్యవహారాన్ని fiau నుఒక్కసారి అరికట్టాలంటే అది జరిగేపని కాదని నా అభిప్రాయం. ఇక్కడ ఎవరు యీపాటి Cheque చెయ్యాలన్నది కనిపెట్టడం చిన్న మందును రోగికి వేసినట్లుగానే ఉంటుంది. అందుకోసం ప్రతి showకు యింత అని వేస్తే మనకు ఆదాయం రావడమే కాకుండా Distributorsకు కూడా లాభంగనే ఉంటుంది Capacity ప్రకారం వారి యిష్టం వచ్చినట్లు టిక్కట్లు అమ్మకుండా కూడా చూడాలి. సినిమా యజమానులు కష్టాల విషయంలో వారు 7 లక్షలు, 8 లక్షలు ఖర్చుపెట్టి థియేటర్లు కట్టుకుంటూంటే కొంత మంది అధికారులు ఏవో చిన్న చిన్న విషయాలను దృష్టిలో పెట్టుకొని నెలల తరబడి లైసెన్సులు యివ్వడం మానేస్తున్నారు. ఉదాహరణకు అత్తిలి గ్రామంలో ఒక థియేటరుకు లైసెన్సు యివ్వడం విషయాలు, కొన్ని విషయాలు చెబుతున్నాను. ఈ మధ్య వెస్టు

10.00 a.m. గోదావరిలో అత్తిలి అనే చోట మంచి థియేటరు కడితే, అక్కడ ఏదో బోది కట్టారని, పర్మిషను లేకుండా పిల్లకాలవను పూడ్చారని ఏదో చెప్పి ఆ థియేటరుకు పర్మిషను యివ్వడం లేదు, ఎంత నష్టమో ఆలోచించండి, వడ్డీ నష్టము, మిగతా నష్టాలు, ఇంత జనాభా వున్న చోట ఒక థియేటరు అనేది గాకుండా థియే టర్లు ఎన్ని పెట్టినా పర్వాలేదు, ప్రజలకు వినోదం వుంటుంది, మనకు ఎంటర్‌టేన్ మెంటు టాక్సు వస్తుంది, అందుకని ఆ కండిషను తొలగించాలని మనవి చేస్తున్నాను. ఫ్రాడ్‌ను ఆ కట్టాలని యిది ప్రపెంచారు, కాని అది పర్మనెంటు సొల్యూషను గాదు, షోకు యింత అని వేస్తే తప్ప లాభం లేదు. లేకపోతే డిస్ట్రిబ్యూటరుకు, ప్రొప్రయ్టా వరుకు కూడా అన్యాయం జరుగుతుంది, దొంగ టికెట్లు అమ్మడం వల్ల. అందుకని పర్మనెంటు సొల్యూషను మంత్రిగారు ఆలోచిస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి.వి.కె. రావు :— అధ్యక్షా, ఈ సవరణ బిలు ఫైన్ నిర్ణయించడానికి పరిమితం అయినప్పటికీ, యీ సినిమా రెగ్యులేషన్సును అతిక్రమించే సినిమా వ్యాపా రస్థుల విషయములో యీ ఫైన్ అధికం చేయడం వల్ల నేరాలు తగ్గుతాయా? అది మంత్రిగారు చూడాలి, ఫైన్ ఎక్కువ చేస్తే యీ మోసం, అవినీతి, లంచగొండితనం,

యీ సినిమా నిర్వాహణలో జరుగుతున్నప్పుడు, వాటిని అరికడుతాము అనుకుంటున్నారా? నా వుద్దేశములో ఫైన్ వల్ల యిది సాల్వ్ గాదు. సమాజములో ఒక శాసనం చేస్తూ వుంటే ఒక శిక్ష, జుర్మానా వేస్తే మనిషి బాగుంటాడు అనుకుంటే అదంతా సాల్వ్ గాదు, డెమొక్రసీలో మంచిది గాదు. ప్రజలను భయపెట్టి తద్వారా ప్రజలను దారిలో పెడుతాము అనుకుంటే అది సరైనటువంటిది గాదు, సామాజిక వ్యవస్థలో అటువంటి శాసనములు చేస్తే అటువంటి దృక్పథం కలిగితే అవకాశవాదులకు, స్వార్థపరులకు, దాంబికులకు లాభం కలిగి సమాజములో కలుషిత వాతావరణం ఎక్కువ అవుతుంది. వేయి రూపాయలకు బదులు పది వేలు చేస్తే దారిలోకి వస్తారంటే నేను విశ్వసించడం లేదు, ఫైన్ గాకుండా యింకొక మిషినరీ వుంది. ప్రభుత్వానికి రావలసినటువంటి ఆదాయాన్ని రాకుండా చేసి అవినీతిద్వారా సప్రెస్ చేసే వారిని అరికట్టడానికి మిషనరీ వుంది, ప్రభుత్వ యంత్రాంగం గాలిలో లేనే లేదు, వారు తమ విధులను నిర్వహిస్తున్నారుగదా, నిర్వర్తించకపోతే ఎందుకు చేయడం లేదు? తగినంత సిబ్బంది వుందా లేదా అనేది పరిశీలన చేయాలి, కాని యీ ఫైన్ ద్వారా, భయం, శిక్ష, బెదిరింపు, నొక్కి వేయడం ద్వారా మన సమాజం బాగుపడుతుంది అనుకుంటే కాదు. అది మాని సక్రమమైనటువంటి దృక్పథముతో ఆలోచించాలని కోరుతున్నాను. వింత వాదన ఏమంటే తప్పు చేసినప్పుడు లైసెన్సు రద్దు చేస్తే ప్రజలకు యిబ్బంది కలుగుతుంది, మనకు వచ్చే డబ్బు రాదు, ఆడబొమ్మలను మగ బొమ్మలను చూడకపోతే ప్రజలు తబ్బిబ్బయి పోతారు, అందుచేత అది మాని వేశామన్నారు, యీ వాదన చాలా చక్కగా వుంది, ఈ వితండ వాదన పనికి రాదు, వీలైన చోట్ల చేస్తున్నారు, వీలు కాని చోట్ల చేయకుండా పోతున్నారు, బయట చెప్పడానికి లేదు, నా నోరు నొక్కి వేస్తారు, నాకు స్వేచ్ఛ లేదు, పోతే తప్పు చేస్తే ఆ సినిమా ద్వారా లభ్యం పొందాలని చేస్తున్నారు. పది వేలు గాకపోతే 20 వేలు యిస్తారు, యీ పద్ధతి మంచిది గాదు, సరైన నియమాలను లెక్క చేయకుండా ప్రజలను మోసము చేస్తే లైసెన్సు క్యాన్సిల్ చేస్తే దారిలోకి వస్తారు, యీనాడు చాలా మంది మోసము చేస్తున్నారు, లంచం తీసుకొని బంగారం చేసుకొని యింటిలో పెట్టుకుంటే, లెక్క పత్రం లేనివారి యింటిలో పడుతున్నారు, లాగి వేస్తున్నారు, యీ పరిస్థితులలో యింత ఖచ్చితంగా వ్యవహారం చేస్తున్నామనుకున్నప్పుడు యీ సినిమా బొమ్మల మీద ప్రేమ ఎందుకు? అది చేయవలసిన అవసరం లేనే లేదు, రద్దు చేయవలసిన అవసరం లేదని భావిస్తూ యీ సూచనలు చేస్తున్నాను. నా మిత్రుడు వంకా సత్యనారాయణగారు సక్రమంగా ఆలోచించాలని కోరాడు, నేను కూడా అదే అభిప్రాయముతో వున్నాను, సినిమా వ్యవహారం అంటే ఎక్కువ డబ్బు వున్నవాడు సినిమాలు కడుతున్నాడు, మంచి సంపాదన వుంది, మొట్టమొదట యాక్టరు కావడం, తరువాత సినిమా తీయడం నడపడం జరుగుతున్నది, తదుపరి రాజకీయాలలో రాణించడం వ్యాపకం అయింది, మంత్రిగారు చెప్పారు, ప్రభుత్వానికి రావలసిన డబ్బు ఏ విధంగా ఎగ్గొడుతున్నది, టికెట్లుపై

మళ్లీ మళ్లీ అమ్మడం గురించి చెప్పారు, దానికి మూల కారణాలు చాలా వున్నవి. సినిమా వ్యవహారము విషయములో సక్రమమైనటువంటి బిల్లును తీసుకువస్తే బాగుంటుందని అభిప్రాయపడుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. రాజశేఖర రెడ్డి (అలంపూర్) :— అధ్యక్షా, సినిమాల విషయములో యీ బిల్లును పెట్టడములో అభ్యంతరం లేదు, బస్సులలో, రైళ్ళలో ఆఫీసర్లకు పాసులు యిస్తున్నారు, సినిమాలలో సేల్స్‌టాక్స్, పోలీసు, రెవిన్యూ డిపార్టుమెంటు వారు వచ్చి సతాయిస్తారు, ఫ్యామిలీ చిల్డ్రన్‌తో వచ్చి కూర్చుంటారు, అందుకని సినిమా ఓనర్సుకు కొన్ని ఫ్రీ పాసులు అని యిస్తే వాటిని ప్రతి షోకు 8, 9, వారు యిలాంటివారికి యివ్వడానికి వీలుంటుంది, యిప్పుడు వారు వచ్చి సినిమా హాలులో కూర్చుండడం వలన సినిమా ఓనర్సు వారి డబ్బు కడుతున్నారు, ఓనర్సుకు సంబంధించిన వారు స్వంతవారు వెళ్ళినప్పటికి కడుతున్నారు, మరి అలాంటప్పుడు ప్రతి సినిమా ఓనరుకు 8 ఫ్రీ పాసులు అయినా ప్రతి షోకు ఎలాట్ చేస్తే బాగుంటుంది అని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం. నాగిరెడ్డి :— అధ్యక్షా, ఈ పెనాల్టీ లెవీ పెంచే విషయములో యిది తెచ్చారు, కాని సినిమా పరిశ్రమకు సంబంధించి కొన్ని ప్రధానమైనటువంటి సవరణలు రానంతవరకు లాభం లేదు, ఎంటర్‌టేన్‌మెంటు టాక్స్ అంతా పంచాయతిరాజ్‌కు రావాలనుకున్నప్పటికి వాస్తవంగా పదియవ వంతు కూడా రావడం లేదనేది హాస్యాస్పదమైన విషయం ఎందుకంటే లెక్కలు పరిశీలిస్తే సినిమా ప్రొప్రయిటర్సు, ఎస్టాబ్లిమెంటు, పిక్చర్ తీసే వ్యవహారం, కరంటు, మేంటేనెన్స్ యివి అన్ని చూస్తే మరి ఎంటర్‌టెన్‌మెంటు క్రింద కడుతున్న టాక్స్‌ను లెక్కలోకి తీసుకుంటే వచ్చేది అక్కడికక్కడికి సరిపోతుంది, అందుకని నష్టములో రన్ చేస్తారా ? లేదు, దొంగ లెక్కలు తయారు చేయనిదే యిప్పుడున్నటువంటి ప్రొసీజరులో నడుపగలిగినటువంటి పరిస్థితి లేదని అర్థం అవుతున్నది.

10-10 a.m. అందుకని యీ డిపార్టుమెంట్సు అన్నిటికి లంచాలు యివ్వవలసిన అవసరం. మీరు యెంత అయితే జరిమాన పెంచాలని అంటూ ఉంటారో ఆ జరిమానా పెరిగిన కొలది యీ కమర్షియల్ డిపార్టుమెంటు, గాని, యితర డిపార్టుమెంట్సు కాని ఆ మోతాదులోనే లంచాలు యిచ్చుకుంటే తప్ప వీరు నడపలేని పరిస్థితి కూడా ఉంది. ఏ ఉద్దేశ్యముతో పంచాయతిరాజ్ ఇనిస్టిట్యూషన్స్‌కు ఆదాయం రావాలని అంటున్నామో అది రావడము లేదు. కమర్షియల్ డిపార్టుమెంటును పట్టుకొని డూప్లికేటు టిక్కట్టు మీద ఆ జవానుని పట్టుకొని వానికి 10 రూపాయలు యిచ్చి ఆ టిక్కట్టు మీద ముద్ర వేయించి నడిపించిన సంఘటనలు కూడా చాలా ఉన్నాయనడములో సందేహం లేదు. దొంగ టిక్కట్లు అమ్మడం లంచాలు తీసుకోవడం పరిపాటు అయిపోయింది. ఈ వస్తున్నటువంటి డబ్బు యే పంచాయితీ ఇనిస్టిట్యూషన్స్ నుంచి వస్తున్నాయో వాటికి అధికారం లేదు, క్లాస్ 1 పంచాయితీ ఉన్నచోట అక్కడి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుకు తనిఖీ చేసే అధికారం ఉంది. కాని 2 పంచాయితీ ఆంధ్రదేశంలో ఉన్నట్లయితే దానికి సర్‌పంచ్ ఎగ్జిక్యూటివ్ అధికారి అయినప్పుడు యీ సర్‌పంచ్‌కి దానిమీద టిక్కట్టు సరిగా యిచ్చారా ? లేదా అనే అధికారం మాత్రం లేదు. రెండవది యీ కమర్షియల్

టాక్సు డిపార్టుమెంటు దగ్గరకు వెడితేనే వీరికి అడ్జస్టుమెంటు అవుతుంది కాని వీరికి డైరెక్టుగా అడ్జస్టుమెంటు కాదు. లాండ్సు అడ్జస్టుమెంటు కావాలంటే తహశిల్దార్ ఆటోమేటిక్‌గా అడ్జస్టు చేస్తాడు. కాని వీరికి ఆ బిల్సు ప్రొడ్యూస్ చేసి చూపిస్తేనే తప్ప అవి అడ్జస్టుమెంటు కాని పరిస్థితి వుంది. అందువల్ల పంచాయితీ ఆదాయం తగ్గుతోంది. లంచగొండితనం పెరుగుతోంది. అందువల్ల మిత్రులు వంకా సత్యనారాయణ గారు చెప్పినట్లుగా దీనికి మద్రాసులో ఒక ప్లాను యేదో ఉందని చెప్పారు. ఎగ్జిబిట్‌కి ఒక షో చూపించి ఎ. బి. సి. డి అని ఒక కేటగిరి పెట్టి వానికి యెంతయినా కాపీ రానీ యింత అని కట్టాలన్నప్పుడు డైరెక్టుగా పంచాయితీకి ఆదాయం రావడానికి వీలుంటుంది. పంచాయితీ యిన్‌స్టిట్యూట్సుకు బాధ ఉండదు. అప్పుడు గిట్టుబాటు అవుతుంది. సినిమా హాలును నడిపే పరిస్థితి ఉంటుంది. యీ వేళ ప్రజలకు కావలసిన వైజ్ఞానిక ప్రదర్శనలు పని చేసి వచ్చిన తర్వాత కొంచెము సంతోషదాయకంగా ఉండడానికి కల్చరల్ సినిమా ప్రోగ్రామ్సు అవసరం ఉంది. దురదృష్టవశాత్తు యీ ఆంధ్ర దేశంలో అన్‌ప్రొడక్టివ్‌గా ఉండే వాటిమీద లక్షల రూపాయలు ఖర్చుపెట్టి లగ్జూరియస్ హాల్సులాగా తయారు చేసి ఒక్కొక్క దానికి 30 లక్షలు, 50 లక్షలు రూపాయలు ఖర్చుపెట్టి వీటిమీద ఖర్చు పెడుతున్నారు. ఏదో ఒక లిమిట్ పెట్టి 5 లక్షల రూపాయలు 6 లక్షల రూపాయలు అంతకు మించి యే సినీమా హాలు ఉండకూడదని నిబంధన ఉండాలి. ఆ సినీమా హాల్సు పేదప్రజానీకానికి అందించడానికి యెక్కువ సంఖ్యలో ఉండవచ్చు. కాని ఒక్కొక్క సినీమా హాలు చూచినట్లయితే నిజాం పాలెస్ లాగా ఉంటున్నాయి. వీటిమీద ఖర్చుపెట్టే డబ్బు అంతా బ్లాక్‌మనీ అని తెలుసు. అందుచేత వీటికి యేదో ఒక అమౌంట్ ఫిక్సు చేసి యింత అమౌంటుతో ఉండాలని పెట్టాలి. ఇప్పుడు ఉన్నటువంటి నిబంధనల ప్రకారం యిదివరకు యెప్పుడో యింత జనాభా ఉన్నచోటనే ఒక టూరింగ్ సినీమా హాలు కట్టాలని ఉంది. కాని యీవేళ ప్రజలలో చైతన్యం పెరిగి ఎంటర్‌టైన్‌మెంట్ పెరిగిందని అనుకుంటూనే మనము 10 సంవత్సరములకు జరిపే సెన్సస్ లెక్కలకు భిన్నంగా యీ మధ్యనే 2, 3 సంవత్సరాల నుంచి ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు అభివృద్ధి దృష్ట్యా జనాభా పెరుగుతున్న దృష్ట్యా వీటి మీద లిమిట్ యెందుకు పెట్టాలని మంత్రిగారిని అడుగుతున్నాను. ఎవరైనా టూరింగ్ సినీమా హాలు పెడతామంటే పెట్టనివ్వండి. కాని లగ్జూరియస్‌గా కాకుండా ప్రజలకు అందుబాటులో ఉండేటట్లుగా ప్రతిచోట పెట్టుకుంటే పెట్టుకోనివ్వడం. ఆ టూరింగ్ హాల్సు 6 నెలలే అక్కడ నడుపుకొనేటట్లుగా ఉండాలంటారు. ఆ టాకీస్ 6 నెలలు ఆడిన తర్వాత ఆ టాకీసును పీకి వేయాలి. ఆ టాకీసును ఒక ఫర్లాంగు తర్వాత పెడితే ఆక్షేపణ లేదు. అక్కడనే మాత్రం ఆక్షేపణ ఉంది. ఆ 6 నెలలు గడువును యింకొక సంవత్సరానికి పెంచుతాము అన్నారు. అన్నప్పటికి కూడా అక్కడ దానిని ఎక్స్‌టెండ్ చేయడానికి అక్కడ యింకొకరు కట్టాలంటే యివ్వడానికి ఆక్షేపణ ఉండవలసిన అవసరం లేదు. యీ రెస్ట్రిక్షన్ ఉండడమువల్ల ప్రక్కన ఒక ఫర్లాంగులో రెండవ శివార్లో ఉంటే ఆక్షేపణ ఉండదు. ఆ శివార్లోనే ఆ ప్రక్కనే ఫర్లాంగు దూరంలో ఉంటే ఆక్షేపణ వస్తోంది. మద్రాసులో సినీమా షోకు యింత అని ఫ్లాట్‌రేట్ వేసినారు అంటున్నారు. దీనిని ఆ రూపములో వేయడము యీ టాక్సు

సరాసరి లోకల్ బాడీస్‌కు వచ్చేటట్లు చేయడం సినిమా హాల్స్ యెన్ని పెడతామన్నా కూడా దానికి రెస్ట్రిక్షన్ లేకుండా టూరింగ్ హాల్స్ పెట్టేదానికి అవకాశం యిచ్చి తద్వారా యీ డబ్బు దుర్వినియోగం కాకుండా లంచగొండితనం రూపుమాపడానికి ఉంటుంది. కాబట్టి అది దృష్టిలో పెట్టుకొని మా యొక్క సంపూర్ణ సవరణ చేస్తే బాగుంటుందని సూచిస్తూ మంత్రిగారు నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:— అధ్యక్షా, యిప్పుడు ప్రవేశ పెట్టబడిన అమెండ్‌మెంటు చాలా ప్రాక్టికల్ ఔట్ : లుక్‌తో వచ్చినటువంటిది. ఇది చాలా మంచిది. ఈ సందర్భములో మిత్రులు నాగిరెడ్డిగారు చెప్పినట్లు నా అభిప్రాయం కూడా యేమిటంటే యీ థియేటర్ ఓనర్స్ తప్పు చేయడానికి కారణాలు యేమిటి? Evasion యెందుకు వస్తోంది? వారికి వచ్చేటటువంటి ఆదాయం వాడు కట్టేటటువంటి టాక్స్‌కు సరిపోతోందా? లేదా? అట్లా సరిపోతే వాళ్ళు యీ దొంగపనులు చేయడానికి అవసరం యెందుకు వస్తోంది? మనము యీ సైకాలిజీని చూసినట్లయితే యీ రోజు మనము కేవలం లెజిస్లేటర్స్‌గా కాకుండా కామన్ మేన్‌గా విచారణ చేసినట్లయితే యీ ఓనర్‌కు వచ్చేటటువంటి లాభాలు అన్నీ వారి అడ్మినిస్ట్రేషన్ ఖర్చులకే చాలడం లేదు. ఈక్వేట్ కావడం లేదు. వాళ్ళకు అయ్యే లేబర్ చార్జెస్, కరెంటు చార్జెస్, కరెంట్ గుడ్స్ అన్నీ కూడా పెరిగిపోయినాయి. ఇన్ని ఉన్నప్పటికి కూడా వాళ్ళకు వచ్చేటటువంటి పర్సంటేజ్ చాలా తక్కువగానే ఉండిపోయింది. ఈ పరిస్థితులలో వారికి హెచ్చు టాక్సేషన్ వేసే బదులు ఆ టాక్సేషన్ రెడ్యూస్ చేసినట్లయితే ఆ యజమానులకు లాభం వచ్చేటటువంటి అవకాశం ఉంది. ఈ థియేటరు ఓనర్‌కు వాళ్ళకు వచ్చేటటువంటి షేర్ కంటె కొంచెము యెక్కువగా ఉంటుంది. కనుక టర్నోవర్ యెక్కువగా అవడములో వాళ్ళకు యెక్కువ షేర్ వచ్చే అవకాశం ఉంది ఎప్పుడయితే మనకు టిక్కట్టు రేటు తగ్గిందో యిండైరెక్టుగా టర్నోవర్ యెక్కువ అయి మనకు కూడ ఇన్‌కం వచ్చే అవకాశం ఉంది. ఉదాహరణకు యీ మధ్యన 'తీర్పు' సినీమా వచ్చింది. అది చాలా తక్కువ ఖర్చుతో తీసిన సినీమా అయినప్పటికి కూడా మన ఎంటర్‌టైన్‌మెంట్ టాక్స్ లేదని యెప్పుడయితే అన్నామో దానికి బ్రహ్మాండమైన రిసెప్షన్ రావడం, విపరీతమైన లాభాలు తీసురావడం జరిగింది; కారణం యేమిటంటే ఒక రూపాయి 50 పైసలకు ప్రతీ కామన్ మేన్ కూడా అందులో ఎంటర్‌టైన్‌మెంటు వేల్యూ తక్కువ ఉండి మోరల్‌గా యెక్కువ వేల్యూ ఉన్నప్పటికి కూడా చాలామంది ప్రజలు తప్పనిసరిగా తక్కువ రేటుకు సినిమాకు వెళ్ళి చూసి రావడం జరిగింది. ఎంటర్‌టైన్‌మెంట్ టాక్స్ కాకుండా యిప్పుడు ఉన్నటువంటి టాక్స్‌కంటే రేడ్యూస్ చేసినట్లయితే థియేటర్ యజమానికి కొంచెం లాభం కలుగజేసినట్లయితే అతడు దొంగపనులు చేసేదానికి సాహసించడు. దొంగ పనులు చేసి అధికారులు చుట్టూ తిరగడం సిగ్గుచేటు కదా. అవసరమయితే థియేటర్ అసోషియేషన్స్‌ను పిలిచి మినిష్టరు గారు ఛాంబరులో వారితో టాక్సేషన్ యెంత ఉంటే బాగుంటుందో వయామీడియాగా డిసైడ్ చేస్తే బాగుంటుందని అనుకుంటున్నాను. మనము యెంత సేపూ ప్రభుత్వం వాళ్ళమీద శాసనాలు తీసుకువచ్చి చేసే బదులు మన సిబ్బంది చేసే పొరపాట్లు యేమైనా ఉన్నాయా, ఆ సిబ్బంది వల్ల యేమైనా వాళ్లు యిబ్బంది పడుతున్నారా చూడాలి. రెవెన్యూ డిపార్టుమెంటు, పోలీసు డిపార్టుమెంటు సిబ్బంది ప్రతి ఒకరు ఫ్రీ టిక్కట్టుతో

సినీమా వెళ్ళడం వల్ల ఆ థియేటరు యజమానికి అనేక యిబ్బందులు వస్తున్నాయి. ఫ్రీ టిక్కెట్టు అయినా కాని ఆ టిక్కెట్టు మీద ఆ యజమానికి ఎంటర్‌టైన్‌మెంటు టాక్సు పడుతోంది. వాళ్ళందరి కుటుంబాల వాళ్లకు థియేటర్ ఓనర్ ఫ్రీ టిక్కెట్సు యివ్వడం వల్ల వాటి మీద కూడా టాక్సు పే చేయవలసి వస్తోంది. ఎందుకంటే వారికి సిబ్బందితో యెక్కువ అవసరాలు ఉంటాయి. అందుచేత ఆ సిబ్బందికి ఫ్రీగా టిక్కెట్లు యివ్వడానికి వీలులేదని, అట్లా ఆ సిబ్బంది ఫ్రీ టిక్కెట్లు తీసుకున్నట్లయితే శిక్షిస్తామని ఒక అడ్మినిస్ట్రేటివ్ ఇనస్ట్రక్షన్సు యిస్తే కొంతవరకు ఆ సినీమా యజమానులు తప్పుడు పనులు చేయకుండా ఉండడానికి వీలుంటుంది. మనము యీ థియేటర్లకు పెట్టే రూల్సు అండ్ రెగ్యులేషన్సు అన్నీ కూడా ప్రాక్టికల్‌గా చూసినట్లయితే విండోస్ మార్పుచేయి, కుర్చీలు, ఫాన్సు మార్పు చేయి అని చెప్పడముతోనే వారికి అనవసరమైన ఖర్చు అవుతోంది. కాబట్టి ఖర్చు లేకుండా చేయాలంటే: యాన్యువల్ ఇనస్పెక్షన్ చూపించే లోపల అన్నీ తగ్గించి కొంచెము లిబరల్‌గా ఉంటే మంచిది. అది ఇంకొక సూచన-అది అప్రస్తుతము అయినప్పటికి మిత్రులు నాగిరెడ్డి గారు చెప్పారు యేమంటే యిప్పుడు జనాభా నిష్పత్తి బట్టి యెన్ని సినీమాలు ఉన్నప్పటికి కూడా ప్రజలలో వాళ్లు పోషించే అవకాశం కనబడుతోంది. ఇదివరకు ఉన్న రిజల్యూషన్ ఒక పర్మనెంటు థియేటర్‌కు టూరింగ్ థియేటరు కొంత దూరం కన్నా ఉండకూడదు, ఒక కిలోమీటరు దూరం లోపల అయితే పర్మిషన్ ఉండకూడదు అని ఆ రిజల్యూషన్సు లిబరల్ చేసి యెన్నో టూరింగ్ సినిమా హాల్సు వచ్చినప్పటికి వాటికి పర్మిషన్ యిచ్చినట్లయితే మన పంచాయితీలకు యెక్కువ ఆదాయం రావడానికి అవకాశం ఉంటుంది కాబట్టి అది చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ విజయశిఖామణి :— అధ్యక్షా, మంత్రివర్యులు ప్రవేశ పెట్టిన ఈ బిల్లు 10-20 a.m.
వాస్తవిక దృష్టితో లేదని నేను భావిస్తున్నాను. వారు మంత్రిగానే కాకుండా వారు కూడ ఒక ప్రొప్రయిటర్ అనేది గుర్తించారా? ప్రొప్రయిటర్‌కు ఉన్న సాధకబాధకాలను ఒకసారి ఆలోచన చేసినప్పుడు యిందులో 10 వేల రూపాయలదాకా వారు పరిమితి పెట్టారు. 10 వేల రూపాయలు అంటే ఈ రోజులలో ఎన్ని లెక్కలు గవర్నమెంటుకు చూపాలో వారికి తెలుసు. అనుభవ దృష్ట్యా వాస్తవిక దృష్టితో చూసినప్పుడు సమంజసంగా లేదు. నాగిరెడ్డిగారు చెప్పినట్లు లైసెన్సు పద్ధతిలో జనాభానుబట్టి కాకుండా పరిసరప్రాంతాలను కాకుండా, చేసుకొనే స్థోమత అందులో లాభాలు వస్తాయని ఒక వ్యక్తి ఆశించినప్పుడు పర్మిషన్ యివ్వడానికి గవర్నమెంట్‌కు ఆక్షేపణ ఉండకూడదు. ఒక వ్యక్తి రు. 3 లక్షలు, 4 లక్షలు పెట్టి సినిమా హాలు కట్టడానికి ముందుకు వచ్చినప్పుడు అతనిని ప్రోత్సాహపరచాలి గాని నిరుత్సాహ పరచడం మన రెవెన్యూను మనమే పోగొట్టుకోవడం అవుతుంది. ఎంటర్‌టెయిన్‌మెంట్ టాక్సు వేసినప్పుడు వాళ్ల యిన్‌కంను పోల్చుకున్నప్పుడు యిలాంటి ఫ్రాడ్సుకు పాలు పడుతున్నారు. యిన్‌కం తక్కువ. టాక్సు ఎక్కువ. ఎంటర్‌టెయిన్‌మెంట్ టాక్సు రిలాక్సు చేస్తే గాని సినిమా తదితరులు బాగుపడే అవకాశం లేదు. సినిమా హాల్సు నిర్మాణంలో పరిమితి పెడితే బాగా ఉంటుంది. మూడు నాలుగు లక్షలు పరిమితి ఉండాలని 20 ఎకరాలలో ఫెలాషియస్ బిల్డింగ్ కట్టివేయడం సమంజసంగా లేదు. చిన్నచిన్న థియేటర్సు ఆయా ప్రాంతాలలో ఎక్కువ చేసినప్పుడు వలుగురు

బ్రతకడానికి ఉద్యోగావకాశాలు కల్పించడానికి అవకాశం ఉంటుంది. పెద్ద పెద్ద సినిమా హాల్స్‌కు యిన్ని అని పర్మిషన్ యిస్తున్నప్పుడు ఈ హాల్ కెపాసిటి 1000, 800, 400 అని యిస్తున్నప్పుడు రాష్ట్రవ్యాపితంగా టోకెన్ పద్ధతి ఎందుకు ప్రవేశ పెట్ట కూడదు? ఒక సినిమా హాల్‌కు వెయ్యి టికెట్స్ అని యిచ్చినప్పుడు— షో చూడ డానికి వచ్చినప్పుడు టోకెన్స్ యిచ్చి తరువాత టోకెన్ తీసుకొన్నట్లయితే ఫ్రాడ్ చేయడానికి అవకాశం ఉండదేమో? దీనిని గురించి పరిశీలిస్తారని ఆశిస్తాను. సినిమా హాల్‌కు డిస్టెన్స్ యున్నది. ఇంత పరిధిలో సినిమా హాల్ ఉండకూడదు అని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటూ ఉంటుంది ఆ నిర్ణయం అనవసరమని భావిస్తు న్నాను. దీనికి దానికి డిస్టెన్స్ అనేది వారియొక్క స్వంత వ్యవహారం. వాటిని కాదనడానికి మనం ఎన్ని శాసనాలు చేసినప్పటికి ప్రాఫిటబుల్ అవునో కాదో ఒక యూనిఫారమ్ పాట్రన్‌లో థియేటర్స్ ఉంటే బాగా ఉంటుంది. కాని కొన్ని లగ్జరియస్‌గా, కొన్ని ఏమి పనికి రాకుండా ఉండడం సరైనది కాదు. థియేటర్స్ యూనిఫారమ్‌గా ఉండడం బాగా ఉంటుంది. 10 వేల రూపాయలు పెనాల్టి వేయడం కంటె మన అఫిషియల్స్ కరప్షన్ అరికట్టడానికి పూనుకుంటే బాగా ఉంటుంది. రెవెన్యూ అఫిషియల్స్, పి. డబ్ల్యు. డి, అఫిషియల్స్ సినిమాకు గుంపుగుంపులుగా వెళ్లడం వల్ల పెనాల్టీని సినిమావారు భరించాల్సివస్తున్నది. అందుచేత ఈ పెనాల్టీని వారి మీద వేయడం కంటె అఫిషియల్స్ మీద వేస్తే బాగా ఉంటుంది. ఒక వ్యక్తి మీద వేయడం బాగా ఉండదు. మంత్రివర్యులు మంత్రవర్యులుగా కాకుండా సినిమా థియేటర్ ప్రొప్రయిటర్‌గా ప్రజా శ్రేయస్సు దృష్ట్యా నిర్ణయాన్ని తీసుకుంటారని ప్రభుత్వానికి మనవిచేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి రంగారెడ్డి:—అధ్యక్షా, ముందుగా చిన్న అభిప్రాయాన్ని తెలగించాలి అనుకున్నాను. మంత్రివర్యులుగానే కాకుండా సినిమా థియేటరు ఓనరుగా అని అన్నారు. సినిమా థియేటరు లేదు. ఎప్పుడైనా చూడడానికి పోతూ ఉంటాను. పోయినప్పుడు టికెట్ కొనుక్కుంటాను, ఇందులో మాట్లాడినటువంటి ఆరుగురి సభ్యులు మంచి సూచనలు చేశారు. పెద్దలు కాకినాడ సభ్యులు మాత్రం జుల్మానాలు యివన్నీ పెంచుతూ పోతే యిది తగ్గుతుందా అని చెప్పినారు. ఇందులో కూడ యిది వరకు ఉన్నటువంటి లైసెన్స్‌ను నిలుపదల చేయడానికి గాని, రద్దు చేయడానికి గాని దానిని తీసివేయలేదు. ఇప్పుడుకూడ జరిగినటువంటి నేచర్ ఆఫ్ అఫెన్స్‌ను బట్టి ఆ లైసెన్సింగ్ ఆథారిటీ చేయడానికి యున్నది. దానిని ఉపయోగించడమే కాకుండా పీనలైజింగ్ పవర్ యిచ్చినట్లయితే తొలుత చెప్పినట్లు వారం రోజులు, నెల రోజులు ఆరు మాసాలు నిలుపుదల చేసేది గాని లైసెన్స్ రద్దుచేసి మరి కొంత కాలం యివ్వ కుండా ఉండడానికి కేవలం ఈ చర్యల వల్లనే నూటికి నూరు పాళ్లు క్రమబద్ధం అవు తుందనే విశ్వాసం నాకు కూడ లేదు. ఈ రోజు లైఫ్ సెంటెన్స్ యివ్వడానికి గాని, హాంగింగ్ గాని మర్డర్ కేసుకు యున్నది. నూటికి నూరు పాళ్లు మర్డర్ జరగకుండా యున్నదా? అది సమాజంలో మార్పు రావాలి. కొంత కాలానికి వస్తుంది. అటువంటి ఫ్రాడ్ కమిట్ చేయడం గాని, నిబంధనలు ఉల్లంఘించడం గాని, అధి కారులు పోయి ఒత్తిడి చేసి టికెట్ లేకుండా కూర్చుని సినిమా చూసేటటువంటిది

గాని యివన్నీ మార్పు రావాలి. దానికి నాను నా మిత్రులు కాంగ్రెస్ సభ్యులు అవకాశం దొరికినప్పుడల్లా ప్రజలలో ఈ ప్రబోధాన్ని చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. వారు చెప్పినటువంటి దానిలో ఒక అభిప్రాయం వెలిబుచ్చారు. ఎందుకీ రెస్ట్రిక్షన్స్ అన్నారు. నంబర్ ఆఫ్ హాల్స్ పర్మనెంట్‌గాని సెమి పర్మనెంట్ గాని టూరింగ్ టాకీ గాని ఎటువంటి రిస్ట్రిక్షన్ ఎక్కడా లేదు. ఇదివరకు ఎక్కడైనా ఉన్నదేమో? ఈనాడు ఎక్కడైనా పర్మనెంట్ థియేటర్, కట్టుకొన్నా, సెమి పర్మనెంట్ థియేటర్, టూరింగ్ టాకీ కట్టుకుంటాను అని ముందుకు వస్తే రిస్ట్రిక్షన్ లేదు (యింటరప్షన్) కొన్ని షరతులకు లోబడి కట్టుకోవాలి. ఒక గ్రామంలో ఒక టూరింగ్ టాకీస్ ఉన్నది. ప్రక్కనే కట్టుకుంటాను అంటే – అట్లా ఉపయోగం లేదు. [illegible] మీటర్స్ పైన కట్టాలని యున్నది. గౌరవసభ్యులకు తెలిసినదే. [illegible] టాకీస్ ఉంటే అవతలకు [illegible] చేటటువంటి పరిస్థితులు ఉంటాయి. [illegible] నిబంధన యున్నది. ఒక ప్రదేశంలో ఒక టూరింగ్ టాకీస్ [illegible] టూరింగ్ టాకీస్ ఆ నిబంధనలు సరిపోయే విధంగా దూరంగా కట్టుకుంటే ఎటువంటి అభ్యంతరం లేదు.

ఒక సెంటరులో ఒక పెర్మనెంట్ టాకీస్ వున్నది. దాని ప్రక్కన మరొక ఒకటో, రెండో వచ్చినవనుకోండి. ప్రేక్షకులు [illegible] షోస్ నుంచి 10-30 a. m.
బయటకు వచ్చేటప్పటికి అక్కడ ట్రాఫిక్ ప్రోబ్లమ్ క్రియేట్ అవుతుంది. వెహికిల్స్ మూవ్ కావడానికి గాని, మనుష్యులు పోవడానికి గాని వీలులేక ప్రమాదాలు జరిగే పరిస్థితి వస్తుంది.

శ్రీ ఎ. హనుమంతరావు (కొవ్వూరు :— చాలచోట్ల ఒకే ప్రదేశములో 3 థియేటర్స్ వున్నవి. 800 మీటర్స్ అనేటప్పటికి 5 ఫర్లాంగుల దూరము వస్తుంది. 200 గజాల దూరము కూడ అక్కర్లేదని నా అభిప్రాయము. ఒక థియేటర్ నుంచి సౌండ్ రావడము గాని, జనము జాస్తి అయ్యే పరిస్థితి గాని పల్లెటూళ్లలో వుండదు. టూరింగ్ టాకీసెస్ విషయములో నిర్బంధనను తొలగించాలని కోరుతున్నాను.

శ్రీ పి. రంగారెడ్డి :– టాకీసులు ప్రక్క ప్రక్కన వుండుటవల్ల యిబ్బంది వుంది. ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ వుంటాయి. వాటి ప్రక్కన టాకీసెస్ వుంటే మాట్నీ టైములో మైక్స్‌వల్ల కలిగే అసౌకర్యము వేరే చెప్పనక్కర్లేదు. ఏ ప్రదేశములో అయినా టాకీసులు కట్టుకోడానికి అవకాశము వుంది. ప్రభుత్వ సిబ్బంది గాని, పంచాయతీ సిబ్బంది కాని టికెట్స్ కొనుక్కోకుండా హాలులో ప్రవేశించే విషయమును గౌరవ సభ్యులు చెప్పారు. అది వాస్తవము కాదని చెప్ప[illegible] లేదు. సత్యమే. ప్రొప్రయిటర్స్ ఊరికే వారిని ఎందుకు రానిస్తు[illegible] ప్రశ్నిస్తున్నాను. రానివ్వకపోతే ఇనస్పెక్షన్ టైములోను, లై[illegible] చేసేటపుడు కావలసిన సర్టిఫికెట్స్ విషయములో హెరాస్ చేసే [illegible] అట్లా చేస్తూ వుంటారుఅనేది వారి వాదనలోని ముఖ్యమైన విష[illegible] లైసెన్సు నిబంధనలను సడలిస్తూ ఉత్తర్వులు జారీ చేయ[illegible]

5 సం.లవరకు లైసెన్సు యిచ్చే పద్ధతిని ప్రవేశపెట్టాము. లైసెన్సుకోసము అప్లయి చేసినపుడు కావలసిన సర్టిఫికెట్స్ సినిమా థియేటరు ఓనర్ సమర్పించిన తరువాతనే లైసెన్సును ఇస్యూ చేయడము కాని, రెన్యువల్ చేయడం కాని జరుగుతూ వుండేవి. ఇకముందు ఈ బాధ్యత హాలు ప్రొప్రయిటర్‌కి వుండదు. రెన్యువల్‌కి ఒక మాసమో, రెండు మాసాలో ముందుగానే అర్జి పెడితే లైసెన్సింగ్ అథారిటీ సర్టిఫికెట్స్ ఇస్యూ చేయవలసిన వారికి సమాచారమును పంపి, ఇన్ని రోజుల లోపల సర్టిఫికేట్స్ వచ్చే విధంగా చూసుకొని రెన్యువల్ చేసి పంపే బాధ్యత అధికారులమీద వుంటుంది. ఆ విధంగా వారు చేయకపోతే సినిమాను విడుదల చేయకుండా కంటిన్యూ చేసుకొనవచ్చు అనేది వుంది. ఓనర్స్ మీద వున్న బాధ్యతను అధికారులపైన పెట్టి ఓనర్స్ పని సులువు చేసినందువల్ల వారు ఏమి చేస్తారో అనే భయము చెందవలసిన పని వుండదు. ఉచితముగా వచ్చేవారిని సాధ్యమైనంతవరకు తగ్గించవచ్చునని చెబుతున్నాను. ఫలానా కేటగిరి ఆఫీసర్స్ వస్తున్నారని వ్రాసినట్లయితే వారిపైన తగు చర్య తీసుకొనడానికి డెప్యూటీ కమీషనర్ వున్న డివిజన్‌లో లోకల్ ఎ.సి.టి.ఓ. కి, డి.సి.టి.ఓ కి తెలియకుండా స్పెషల్ స్క్వాడ్స్ సర్‌ప్రయిజ్ విజిట్స్ చేసే ఏర్పాటు చేయడం జరిగింది. డెప్యూటీ కమీషనరు వున్న డివిజనల్ వారు వెళ్లినపుడు ఏ స్థాయికి చెందిన ఆఫీసరు అయినప్పటికి టికెట్ లేకుండా సినిమా హాలులోకి వెళ్లినట్లయితే నోట్ చేసుకొనవలసి వుంటుందని చెప్పడం జరిగింది. దీనివల్ల ఇకముందు ఉచితముగా వెళ్లేది సాధ్యమైనంతవరకు తగ్గుతుందని నా అభిప్రాయము. అవసరమైతే అనుభవములో ఇంకా కట్టుదిట్టం చేయడం జరుగుతుంది. భవిష్యత్తులో ఏ స్థాయి ప్రభుత్వోద్యోగి అయినప్పటికి ఊరికే సినిమాకు వెళ్లేది విరమించుకొనడం మంచిది అని ఈ సభలో జరిగిన చర్చలను పురస్కరించుకొని వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. మనంతట మనమే దీనిని వర్తింపచేసుకొని ఈ బాధ్యత నుంచి ఎగ్జిబిటర్స్‌ను తొలగించడము మంచిదని అభిప్రాయపడుతున్నాను. ఈ టాక్సేషన్ లేకుండా షో టాక్స్ అనో, ఇంకొక విధంగానో కాంపోజిషన్ అమలులో ఎందుకు పెట్టకూడదనే సూచన చేశారు. ఇటువంటిది మద్రాసులో ప్రవేశపెట్టి, కొంత అనుభవము వచ్చిన తరువాత దానిని విరమింపచేసుకొన్నారు. మరల అటువంటిది పెట్టాలనే ఆలోచన వున్నట్లు తెలుస్తున్నది. మన ఉన్నతాధికారులను అక్కడకు పంపించి అక్కడి విధానమును పరిశీలన చేయించడం జరిగింది. ఇంకా పరిశీలనలో వుంది. జనాభా పెరుగుదలనుబట్టి, స్టాండర్డు ఆఫ్ లివింగ్‌నిబట్టి, ఎంటర్‌టెయిన్‌మెంట్ విషయాలు ఎక్కువ అవగాన్నిబట్టి ఆదాయమును ప్రభుత్వముగా ఎక్కువగా తీసుకొనాల్సిన బాధ్యత ప్రభుత్వముపైన వుందనే విషయమును అందరూ అంగీకరిస్తారని అనుకొంటున్నాను. ఈ మధ్య ఎగ్జిబిటర్స్ వస్తే చెప్పాను. "మీరందరూ సమావేశమై ఇటువంటి కాంపోజిషన్ మాకు కావాలని సూచనలిస్తే, ప్రభుత్వానికి ఆదాయము తగ్గని పద్ధతులలో మీరు అంగీకరిస్తే తప్పకుండా ఆలోచిస్తాము" అనే మాట వారికి చెప్పాను. ఇది అంత సులువైన విషయము కాదు. ఒక పట్టణములో 20 లక్షలు ఖర్చుపెట్టి కట్టిన ఎయిర్‌కండిషన్డు థియేటర్ వుంటుంది. 6 లక్షలతో కట్టిన మరొక థియేటర్ వుంటుంది. టూరింగ్ టాకీస్ వుంటుంది. థియేటర్ స్థాయి,

పట్టణ జనాభా, రేట్స్ ఇవన్నీ దృష్టిలో పెట్టుకొన్నపుడు అన్ని రకాలైన థియేటర్స్ 1500 వరకు వున్నపుడు ఇంత షో టాక్స్ అని నిర్ణయించడం ఎట్లా సాధ్యపడు తుందనేది నేను ఊహించలేకుండా వున్నాను. ఎగ్జిబిటర్స్‌ని చెప్పమని చెప్పాను. ఒకరు ప్రొడ్యూసర్‌గా వుంటారు. ఆయనే డిస్ట్రిబ్యూటర్, ఆయనకే థియేటర్ వుంటుంది. అటువంటివారు దీనిని ఇష్టపడరు. ఈ యిబ్బందులన్నీ ఎగ్జిబిటర్స్ ఎసోసియేషన్‌వారు చర్చించుకొని ప్రభుత్వానికి నష్టము రాని విధానమును సూచిస్తే ప్రభుత్వ మాలోచిస్తుందని చెప్పాను. నష్టము రాకుండా వుండినట్లయితే తప్పకుండా ఆలోచన చేసుకొనవచ్చు. ఓనర్స్ కుటుంబ సభ్యులు కూడ టికెట్స్ కొనాలనే నిబంధనను సడలించాలని రాజశేఖరరెడ్డిగారు చెప్పారు. ఇప్పుడున్న నిబంధన ప్రకారం టికెట్ కొనాలని వుంది. ఏదైనా కొంత సులువు చేస్తే బాగుంటుందని ఆలోచన చేస్తున్నాము. ఇటువంటిది వున్న ఇతర రాష్ట్రాలలో ఏ విధంగా చేశారనేది వుంది. ఒక పెర్సంటేజి వారి ఫామిలీ మెంబర్లకు కాంప్లిమెంటరీ టికెట్స్ యిచ్చే విషయాన్ని ఆలోచించడం జరుగుతుంది. పెర్సంటేజి అనేటప్పటికి మిస్‌యూజ్ చేసే అవకాశము వుంటుంది. కొంత సులువు చేయడానికి ఏదైనా మార్గము వుంటే ఆలోచిస్తామనే మాటను మనవిచేస్తూ, ఇప్పుడు జరుగుతున్న లోపాలను అరికట్టడానికి దీనిని తీసుకువచ్చాము. ఎంటర్‌టెయిన్‌మెంట్ టాక్స్ విషయము రేపు సభలో వస్తుంది. కట్టుదిట్టమైన చర్యలు తీసుకొనడమువల్ల 1973-74 లో 623 లక్షలు ఎంటర్‌టెయిన్‌మెంట్ టాక్స్‌గా వచ్చేది 1974-75 లో 1091 లక్షలు వచ్చినది. ఈ సం.రం డిసెంబరు ఆఖరుకే 1020 లక్షలు వచ్చినది. చాల ఫ్రాడ్ జరుగుతున్నదని గౌరవ సభ్యులు చెప్పారు. అందువల్లనే దీనిని తీసుకురావడం జరిగింది. 10 వేల రూపాయల పెనాల్టీ ఎక్కువ అని విజయ శిఖామణిగారు అన్నారు. పిచ్చుకపైన బ్రహ్మాస్త్రము వేసినట్లుగా వుందన్నారు. అది హైయస్టు లిమిట్‌గా పెట్టాము. 200 వేయవచ్చు, 300 వేయవచ్చు, టిక్కట్లు వారే అచ్చువేసి సీలువేసే పెద్దమనుష్యులు దొరికితే పెనాల్టీ ఈ విధంగా వేయకపోతే కష్ట మౌతుంది. లోకల్‌గా వున్న అథారిటీ విచక్షణతో వేస్తారు. దానిపైన అప్పీలు చేసుకొనవచ్చు. విండిక్టివ్‌గా, పార్షియల్‌గా చేశారని బుజువైతే ప్రభుత్వము మార్పు చేయడానికి అవకాశము ఇందులో కల్పించినది. అందువల్ల ఈ సవరణ బిల్లును ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ యమ్. నాగిరెడ్డి :—800 మీటర్లు అనేటప్పటికి 5 ఫర్లాంగుల దూరమవు తుంది. పల్లెటూళ్ళలో లైటు సౌకర్యము వుండదు. ఒక హాలు నుంచి ఇంకొక హాలుకు 800 మీటర్లు అనేటప్పటికి వెళ్ళడం చాల కష్టమౌతుంది. హెవీ ట్రాఫిక్ వచ్చే విషయము వుండదు. అందువల్ల 50 లేక 100 మీటర్ల దూరము అని పెడితే బాగుంటుంది.

శ్రీ విజయశిఖామణి :—అధ్యక్షా, నాగిరెడ్డిగారు చెప్పినదానితో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. చుట్టుప్రక్కల 7, 8 మైళ్ళ దూరములో వున్న పల్లెల నుంచి సినిమా చూడడానికి ప్రజలు వస్తారు. ఒక టాకీసు నుంచి ఇంకొక టాకీసుకు వెళ్ళడానికి సినిమా ప్రారంభమయిపోతుందేమోనని పరుగులు తీస్తారు. కనుక దగ్గరలో వుండడమే మంచిది. టోకెన్ సిస్టమ్ గురించి చెప్పాను. 1000

సీట్స్ కెపాసిటీ వుంటుందనుకోండి. టోకెన్ తీసుకొని సినిమా హాలులోకి వెడతారు. అయిపోయి వెళ్ళిపోయేటపుడు యిచ్చివేస్తారు. ఏ విధమైన మోసము జరగడానికి అవకాశము వుండదు.

శ్రీ వంకా సత్యనారాయణ :—షో టాక్స్ విషయములో యిబ్బందులున్నట్లు చెప్పారు. ఎగ్జిబిటర్స్, ప్రొడ్యూసర్స్, డిస్ట్రిబ్యూటర్స్‌ని కూర్చోబెట్టి డిస్కస్ చేస్తే సొల్యూషన్ దొరుకుతుంది. ముగ్గురికి లాభము జరిగే విధంగా వుంటుంది. కన్సల్టేటివ్ కమిటీ ముందుకు పిలిచి డిస్కస్ చేస్తే సొల్యూషన్ దొరుకుతుంది. దీనిని పునఃపరిశీలన చేయాలని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. రంగారెడ్డి :—వారే ఆలోచించుకొని చెప్పాలని వారి ముగ్గురికి చెప్పాను. వారి ఆలోచన అయిన తరువాత వారిని పిలుస్తాను. సలహా యిచ్చిన సభ్యులను పిలుస్తాం. ఇంకా కట్టుదిట్టం చేస్తే ఇప్పుడు వచ్చేదానికి రెండింతలు వస్తుందని చెబుతున్నారు. గౌరవ సభ్యుల సలహాలను కూడ తీసుకొని చేయడానికి సిద్ధముగా వున్నాను. సులభముగా చేసుకొనగలిగితే సంతోషము. మద్రాసులో ప్రవేశపెట్టి విత్‌డ్రా చేసుకొనడం జరిగింది. ఈ కాంపోజిషన్ పెడితే కొంతమంది ఒప్పుకొనడం, కొంతమంది ఒప్పుకొనకపోవడము వస్తే సుముఖముగా ఆలోచించడానికి సిద్ధముగా లేను అని మనవిచేస్తున్నాను. అన్ని పట్టణాలకు అప్లయి చేసే దుస్థితిలో ఉంది జనాభా ఉన్నంతవరకు చెయ్యమంటే చేస్తాము. టూరింగు టాకీసు అయితే దానికి చేస్తాము. సత్యనారాయణగారిని పిలిచి ఆలోచించి, చర్చ చేసి ఒక విధానం ఆలోచించడం జరుగుతుంది. దూరము విషయములో పూర్తిగా అంగీకరిస్తున్నాను. 1800 మీటర్లు విషయములో ఎక్కడయినా లొకేషన్ చూపి మినహాయింపు యివ్వడం జరుగుతుంది.

శ్రీ ఎం. నాగిరెడ్డి :—పెద్దపెద్ద లగ్జరీ థియేటర్లు ఉన్నాయి. వారు యీ టాక్సులు కట్టారా ?

Mr. Speaker :—The question is :

That the Andhra Pradesh Cinemas (Regulation) (Amendment) Bill, 1976 be circulated to elicit public opinion."

The motion was negatived.

Mr. Speaker :—The question is :

That the Andhra Pradesh Cinemas (Regulation) (Amendment) Bill, 1976 be taken into consideration.

The motion was adopted.

Sri C. V. K. Rao :—Sir, I beg to move:

"In Clause 2 for the words "ten thousand rupees" substitute the words "one thousand and five hundred rupees".

Mr. Speaker :—Motion moved.

The question is:

"In Clause 2 for the words "ten thousand rupees" substitute the words "one thousand and five hundred rupees".

The motion was negatived.

"In Clause 2 for the words "ten thousand rupees substitute the words "two thousand rupees".

Mr. Speaker :—Motion moved.

The question is :

"In Clause 2 for the words "ten thousand rupees substitute the words "two thousand rupees",

The motion was negatived.

Sri C. V. K. Rao :—Sir, I beg to move:

"In Clause 2 for the words "two hundred rupees" substitute the words "one hundred rupees".

Mr. Speaker :—Motion moved.

The question is :-

"In Clause 2 for the words "two hundred rupees" substitute the words "one hundred rupees".

The motion was negatived.

Mr. Speaker :—The question is :-

"That Clause 2 do stand part of the Bill".

The motion was adopted and Clause 2 was added to the Bill.

CLAUSE—3.

Sri C.V.K. Rao :— Sir, I beg to move :

"In Sub-Clause (i) of Clause 3 for the words "rupees ten thousand" substitute the words "rupees one thousand".

Mr. Speaker :—Motion moved.

The question is :

"In Sub-Clause (i) of Clause 3 for the words "rupees ten thousands" substitute the words 'rupees one thousand".

The motion was negatived.

Sri C.V.K. Rao :—Sir, I beg to move :

"In sub-clause (i) of Clause 3 for the words "rupees ten thousand" substitute the words "rupees two thousand",

Mr. Speaker :—Motion moved.

The question is :

"In Sub-Clause (i) of Clause 3 for the words "rupees ten thousand" substitute the words "rupees two thousand".

The motion was negatived.

Mr. Speaker :—The question is :

"That Clause 3 do stand part of the Bill".

The Motion was adopted and Clause 3 was added to the Bill.

CLAUSES 4, 1, ENACTING FORMULA AND LONG TITLE

Mr. Speaker :—The question is :

"Clauses 4, 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

The Motion was adopted, and Clauses 4, 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri P. Ranga Reddy :—I beg to move:

"That the Andhra Pradesh Cinemas (Regulation) (Amendment) Bill, 1976 be passed. "

Mr. Speaker :—Motion moved.

The question is :

"That the Andhra Pradesh Cinemas (Regulation) (Amendment( Bill, 1976 be passed."

The motion was adopted and the Bill was passed

THE ANDHRA PRADESH FOREST (AMENDMENT) BILL 1976.

Sri Mohd. Ibrahim Ali Ansari (Minister for Forests):—Sir, I beg to move :

"That The Andhra Pradesh Forest (Amendment) Bill, 1976 be taken into consideration."

Mr. Speaker :—Motion moved.

